https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 244 | కర్నూలు | శుక్రవారం, 19 జనవరి 2024 | పేజీలు 10 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# ఇళ్ల పథకంలో వడ్డీరాయితీ జమ

- రియంబర్స్‌మెంట్ కింద రూ.46.9 కోట్లు విడుదల
- బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో జమ చేసిన సీఎం జగన్

అమరావతి, జనవరి18 (శ్రీచక్ర) :




రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈ దఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రియింబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమం జరుగుతుంది. గతంలో సుమారు ఐదు లక్షలకు పైబడి అక్క చెల్లెమ్మలకు రూ.50 కోట్ల పైబడి ఇచ్చాం. రూ.35వేల రుణాలను పావలా వడ్డీకే ఇస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు ఇచ్చాం. అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఒక్కో ఇంటికి 2.7 లక్షలు ఖర్చు అవుతుంది. మౌలిక సదుపాయాలకు మరో రూ.1 లక్ష ఖర్చు అవుతోంది. ఇళ్ల నిర్మాణంకోసం ఉచితంగా ఇసుక ఇస్తున్నాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. 'సిమెంటు, స్టీల్, మెటల్ ఫ్రేంలు తదితర ఇంటి సామగ్రి మీద కనీసంగా రూ.40వేలు మంచి జరిగేలా చూస్తున్నాం. ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టి, ప్రాంతాన్ని

(మిగతా 2వ పేజీలో..)

## శ్రీరామ జన్మభూమిపై స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి18 (శ్రీచక్ర) :




రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముందుగా గురువారం శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. దీనితో పాటు రాముని చిత్రంతో కూడిన స్టాంపుల పుస్తకాన్ని కూడా ప్రధాని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. ఈ 48 పేజీల పుస్తకంలో 20 దేశాల స్టాంపులు ఉన్నాయి. రామాలయ పోస్టల్ స్టాంపు విడుదల అనంతరం ప్రధాని మోదీ ఓ వీడియో సందేశాన్ని కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ మొత్తం 6 తపాలా స్టాంపులను విడుదల చేశారు. వీటిలో రామాలయం, గణెళిశుడు, హనుమం తుడు, జటాయువు, శబరి మొదలైనవి ఉన్నాయి. ఈ 48 పేజీల పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు సహా 20కి మించిన దేశాలు విడుదల చేసిన పోస్టల్ స్టాంపులు ఉన్నాయి.



## తెలుగువారి దమ్ము, ధైర్యం ఎన్టీఆర్

- నివాళి అర్పించిన బాలకృష్ణ

హైదరాబాద్, జనవరి18 (శ్రీచక్ర) :

తెలుగువారి దమ్ము, ధైర్యం ఎన్టీఆర్ అని కుమారుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్‌కు మరణం లేదని, ప్రజల హృదయాల్లో చిరకాలం సజీవంగా ఉన్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలచిపోతాయని తెలిపారు. ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలను మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని వివరించారు. పేదవారి ఆకలిని ఎన్టీఆర్ తీర్చారని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కును ఎన్టీఆర్ కల్పించారని బాలకృష్ణ తెలిపారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారని పేర్కొన్నారు. కొందరు ఎన్టీఆర్‌ను దైవంగా చూస్తారని బాలకృష్ణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ నడిచిన మార్గం స్ఫూర్తిదాయకం అని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొస్తాం అని బాలకృష్ణ వెల్లడించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. కుమారుడు బాలకృష్ణ, మనమళ్లు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, మనమరాలు అలేఖ్య రెడ్డి అంజలి ఘటించారు.



## ఎన్టీఆర్ కలలను నిజం చేద్దాం

- రామరాజ్య స్థాపనకు ప్రజలంతా కలసిరావాలి
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళి

అమరావతి, జనవరి18 (శ్రీచక్ర) :



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ కలను నిజం చేయడమే తెలుగు ప్రజల కర్తవ్యం కావాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి బాబు నివాళులర్పించారు. రామరాజ్య స్థాపనకు ఎన్‌టిఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలన్నారు. తెలుగు ప్రజలారా రండి అంటూ.. ఆనాటి రామన్న రాజ్యం తిరిగి సాధించుకుందామని, దేశంలో సంక్షేమ పాలనకు ఎన్‌టిఆర్ ఆద్యుడు అని బాబు ప్రశంసించారు. ఒకే ఒక జీవితం రెండు తిరుగులేని చరిత్రలు ఉన్నాయని కొనియాడారు. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చారని మెచ్చుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా అందరం కదిలి తిరిగి రామరాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతోందని, ఎన్టీఆర్ ఆనాడు 'తెలుగుదేశం పిలుస్తోంది. రా... కదలిరా!' అని ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకొని 'రా... కదలిరా!' కార్యక్రమానికి పిలుపునిచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు ప్రజలరా! రండి... ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. ఒకే ఒక జీవితం... రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది... తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాల ని చంద్రబాబు పేర్కొన్నారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

- ఏకమవుతున్న కాంగ్రెస్ వాదులు
- పార్టీ బలోపేతానికి కలసి రానున్న పరిస్థితులు

విజయవాడ, జనవరి18 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఎపి కాంగ్రెస్‌లో మళ్లీ కదలిక వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు సీనియర్లు రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు. చురకుగా వ్యవహరించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఆనాడు వైఎస్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న కెవిపి రామచవంద్రారవు మరోమారు చురుకుగా వ్యవహరించే అవకాశం ఉంది. దీనినితోడు వైసిపిలో అసంతృప్త నేతలంతా షర్మిల వైపు చేరవచ్చు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇప్పటికే షర్మిలతో కలసి నడుస్తానని ప్రకటించారు. ఉండవల్లి అరుణ్ కుమార్, హర్షకుమార్, టి. సుబ్బరామిరెడ్డి వంటి ఉద్దండులు మరోమారు తెరపైకి వచ్చే అవకాశాలున్నాయి. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చీఫ్‌గా బాధ్యతలు ఇచ్చింది. కుమారుడి పెళ్లి పనుల్లో కాస్త బిజీగా ఉన్న షర్మిల రెండు, మూడు రోజుల్లో

(మిగతా 2వ పేజీలో..)



## పాలమూరు రెండుసీట్లపై పార్టీల గురి

- రెండింటా గెలుపుకోసం బీఆర్ఎస్ దృష్టి
- ఉమ్మడి జిల్లాపై పట్టుబిగించిన సీఎం రేవంత్

మహబూబ్‌నగర్, జనవరి18 (శ్రీచక్ర) :

తెలంగాణలోని అన్ని పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. సిఎం రేవంత్ రెడ్డికి ఓ రకంగా ఉమ్మడి పాలమూరు జిల్లా సొంతం కావడంతో ఆయన ఇక్కడి రెండు స్థానాలపై దృష్టి సారించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇక్కడ గెలవడం

(మిగతా 2వ పేజీలో..)






# అహంకారం చావని బీఆర్ఎస్ నేతలు !

చింతచచ్చినా పులుపు చావలేదన్నది సామెత... ఇది సరిగ్గా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. అధికారం పోయినా అహంకారం చావలేదు. తెలంగాణను అడ్డంగా దోచుకుని అప్పులకుప్పగా చేసి..ఎన్నో హామీలు గుప్పించి.. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను వంచించిన నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే విమర్శలకు దిగడం చూస్తుంటే వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా వంద రోజులు కూడా కాలేదని ఆగుతున్నామని, లేకపోతే హామీల అమలుపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వాళ్లమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి పరాకాష్టగా చూడాలి. అలాగే ఇంకా ప్రజలు కెసిఆర్‌నే సిఎంగా కోరుకుంటున్నారని..కెసిఆర్ సిఎంగా లేకపోవడంతో బాధపడు తున్నారని మరో ఎమ్మెల్యే కెటి రామారావు చేసిన వ్యాఖ్యలు కూడా అధికార అహంకారాన్ని సూచిస్తు న్నాయి. ఈ ఇద్దరు నేతలు గత కొన్ని రోజులుగా చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారాన్ని పరాకాష్టకు చేర్చాయి. తెలంగాణ ప్రజలు చెమటోడ్చి, ప్రాణాలు అర్పించి తెచ్చిన తెలంగాణలో అధికారం అనుభవించి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న వారి అవినీతిని చీల్చి చెండాడాలి. చరిత్రలో మరోమారు ఇలా అధికారం అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడాలంటే భయపడేలా చేయాలి. నిజానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత తీసుకుంటున్న చర్యలను ప్రజలు స్వాగతిస్తున్నారు. ప్రజలు నిరంకుశ పాలన పీడవిరగడ అయ్యిందన్న భావనలో స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారు. ముందుగా అనేక అక్రమాలకు బిఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి. అందులో ధరణి అక్రమాలు, మిషన్ భగీరథ దుర్వినియోగం, మిషన్ కాకతీయ దుర్వినియోగం వంటివి ఉన్నాయి. నిన్నిటికి నిన్న ఖాజాగూడలో అక్రమంగా విల్లాల కోసం ప్రభుత్వ భూముల్లో రోడ్డు వేయడం వంటివి వున్నాయి. ఇవికాక నయీం డైరీ, మియాపూర్ భూముల బాగోతం, 111 జీవో రద్దు, ప్రభుత్వ భూముల ఆక్రమ అమ్మకాలు, అక్రమ ఆక్రమణలు, సొంతపార్టీకి కోకాపేటలో భూముల కేటాయింపు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు వంటివన్నీ ఉన్నాయి. అన్నింటికి మించి భూములను అప్పనంగా అమ్మి తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు. సకాలంలో జీతాలు ఇవ్వలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌ను భ్రష్టపట్టించారు. ఇంటర్ పరీక్షల పేపర్ల లీకేజీలతో విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక అధికార దుర్వినియోగాలు కోకొల్లలు. వీటికి సమాధానం రావాలి. అంతెందుకు జర్నలిస్టులకు భూ కేటాయింపులో సుప్రీం తీర్పును కాలరాచినందుకు నిలదీయవచ్చు. సుప్రీం తీర్పునే ఖాతరు చేయని వారు పాలకులు ఎలా అవుతారో చెప్పాలి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరింత అప్రమత్తం కావాలి. బిఆర్ఎస్ అక్రమాలను ఎక్కడిక్కడ నిలదీయాలి. ఈ సమస్యలపై ప్రశ్నలు సిద్దం చేసుకుని నిలదీయాలి. ఎంపి ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలో అడగాలి. ఎందుకు తెలంగాణను భ్రష్టు పట్టించారో అడగాలి. కొన్ని రోజులైతే బిఆర్ఎస్ నేతలు ఇంట్లో కూర్చున్నా, రండి రండని ప్రజలే బయటకు తీసుకువస్తారని హరీష్ రావు అనడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ప్రజలు అంత వెర్రిబాగుల వారని అనుకుంటున్నారా ఏమో అని అనిపిస్తోంది. కర్నాటక లో ఐదు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని హరీష్ రావు విమర్శించడం అహంకారానికి పరాకాష్ట. అక్కడి సంగతి ఎందుకు ..ఇక్కడి తమ పదేళ్ల అవినీతిపై మాట్లాడితే మంచిది. శ్వేతపత్రాలపై మాట్లాడాలి. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై మాట్లాడాలి. రైతుబంధు పేరుతో అప్పనంగా దోచిన సంగతిపై మాట్లాడాలి. కర్ణాటక ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలుతుందని ఎవరో హెచ్చరించారని అంటున్న హరీష్ రావు..ఇక్కడ కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడాలి. మన దగ్గర కూడా కాంగ్రెస్ నేతలు గ్యారంటీల చావు వార్త చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని చెప్పడం ద్వారా తమ పార్టీ వారిలో భరోసా నింపవచ్చేమో కానీ ప్రజలను ఇకముందు ఎంతమాత్రం నమ్మించలేరని గుర్తించాలి. తెలంగాణ పేరుతో వంచించిన పాపం ఇంకా భరించాల్సిన అసవరం ప్రజలకు లేదు. ఇంతకాలం అధికారంలో ఉండి కాకమ్మ కథలు చెబుతూ వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించడం ద్వారా ప్రజలు మరోమారు విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ సమస్యలకి పరిష్కారం కోసం బిఆర్ఎస్ నేతలను ఎక్కడిక్కడ నిలదీయాల్సిన సమయం వచ్చింది. అప్పులు ఎవరు కడతారో..ఎలా కడతారో చెప్పాలని నిలదీయాల్సిన అవసరం వచ్చింది. కిషన్ రెడ్డినో, రేవంత్ రెడ్డినో, బండిసంజయ్‌నో విమర్శించి పబ్బం గడుపుకునే రోజులు పోయాయని కెటిఆర్, హరీష్ రావులు గుర్తించాలి. ప్రజలను ఇంకా మాయమాటలతో మోసపుచ్చలేమని గుర్తించాలి. వారివల్ల ఒక్క పనికాదని గత పదేళ్లలో తేలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిస్తేనే వాళ్లు చేసిన పాపాలు పూర్తిగా పరిహారం అవుతాయి. గత పదేళ్లలో విభజన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. వాటిని సాధించడంలో బిఆర్ఎస్ ఎంపిలు కనీస ప్రయత్నం చేయలేదు. అప్పుడే చేయని వారు ఇప్పుడు చేస్తారన్న భరోసా లేదు. ఈ కీలక సమయంలో బిఆర్ఎస్ ఎంపిలు ఢిల్లీలో ఉంటే..తెలంగాణకు మరింత నష్టమని గుర్తించాలి. ఇది పాముకు పాలుపోయడమే అవుతుంది. అందువల్ల బిఆర్ఎస్ పట్ల ప్రజలు జాగరూకతతో ఉండాలి. అప్పుడే తెలంగాణకు మేలు చేకూరుతుంది.

# ఇళ్ల పథకంలో వడ్డీరాయితీ జమ

(మొదటి పేజీ తరువాయి)

బట్టి రూ.2.5లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ ఉంది. అన్ని కలుపుకుంటే దాదాపు ప్రతి అక్క చెల్లెమ్మకు రూ.5 -20 లక్షల వరకూ ఒక ఆస్తిని ఇవ్వగలిగాం. ఈ అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. కేవలం పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున రుణాలు ఇప్పిస్తున్నాం. ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సీఎం జగన్ తెలిపారు. 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇళ్లను మంజూరు చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామిమవిగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్దిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీని కూడా రీయింబర్స్‌మెంట్ చేవియవినున్నారు. తొలి విడత లబ్దిదారులకు వడ్డీని రీయింబర్స్‌మెంట్ చేశారు. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మల పేరిట పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు చొప్పున ఇవ్వడమే కాకుండా, ఉచితంగా ఇసుక సరఫరా ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇతర నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించడంతో మరో రూ.విఠ40 వేల మేర లబ్ది కల్పిస్తున్నారు. పావలా వడ్డీకే రూ.35వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నారు. ఇలా మొత్తంగా ఒక్కో లబ్దిదారుకు రూ.రూ2.70 లక్షలు చొప్పున లబ్ది చేకూరుస్తున్నారు. దీనికి అదనంగా మరో రూ.లక్షకు పైగా ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బ్యాంకులు 9 నుంచి 11 శాతం వడ్డీవితో రుణాలు ఇస్తున్నాయి. అయినా వారిపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దఫా అర్హులైన 4,07,323 మంది లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఇలా సంవత్సరంలో రెండు పర్యాయాలు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం అందించనుంది.



# షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందన్న నమ్మకాన్ని కలిగించడం కోసం షర్మిల ముందుగా అందరిని కలుసుకుని ముందుకు సాగే అవకాశం ఉంది. అందుకోసం ప్రజల్లో నమ్మకం కలిగించేలా పర్యటనలు చేసే అవకాశం కూడా ఉంది. గతంలో పాదయాత్ర తో ప్రజల్లో కదలిక తెచ్చిన చరిత్ర ఆమెది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. అంటే ఒక శాతం కన్నా తక్కువ. ఇప్పుడు షర్మిలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేకత, కాంగ్రెస్‌పై ప్రజల్లో అభిమానం వెనక్కి తెచ్చుకోవడం వైఎస్ కుమార్తెగా మళ్లీ పార్టీ బాధ్యతలు తీసుకోవడం వంటివన్నీ కలసి ఆరనున్నాయి. వైఎస్ అనుచరులు కూడా ఆమె వెంట నడిచే అవకాశాలు ఉన్నాయి. జగన్‌తో ఇమడలేని వారు ముందుగా షర్మిలను అనుసరిస్తారు. ఇలా అనేక అంశాల ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం ప్రయత్నించవచ్చు ఈ విషయం అంతా షర్మిల చేతుల్లోనే ఉంది. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీరో పొజిషన్‌లో ఉంది. ఆ పార్టీ పోగొట్టుకోవడానికి ఏమీ లేదు. ఎంత వచ్చినా వచ్చినట్లే. కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకుని షర్మిల బలం పుంజుకుంటే ఆమె రాజకీయ జీవితం మలుపు తిరుగుతుంది. ఇప్పటికే తెలంగాణలో షర్మిల రాజకీయ పార్టీ పెట్టి ,సుదీర్ఘమైన పాదయాత్ర చేసి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పార్టీని నడిపినా నాన్ లోకల్ అన్న భావన ప్రజల్లో నాటుకు పోయింది. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి పోటీ నుంచి విరమించుకోవడం ద్వారా వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. అక్కడ పోటీ చేసి ఉన్నట్లయితే ఇప్పుడు ఏపీలో రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చివుండేద ఇకాదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆమెకు సువర్ణావకాశం వచ్చినట్లే. రాజకీయంగా బలోపేతం అవ్వాలనుకుంటే.. షర్మిలకు కాంగ్రెస్ గొప్ప చాన్స్ ఇచ్చినట్లేనని భావించాలి. ఏ రాజకీయ పార్టీకి అయినా ఓటు బ్యాంక్ అనేది ఉండాలి. అలా ఉంటేనే ఆ పార్టీ ఎన్నికల రేసులోకి వస్తుంది.కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ జగన్‌కు బదలా యింపు జరిగింది. ఓ రకంగా ఇప్పుడ షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడం వల్ల ఆ ఓటుబ్యాంక్ ఎంతోకొంత కాంగ్రెస్‌కు చేరుతుంది. గట్టిగా ప్రయత్నిస్తే జగన్‌పై ఉన్న అసంతృప్తి కారణంగా మరింత జమకాగలదు. సంప్రదాయ కాంగ్రెస్ వాదులు అందరూ ఇష్టం ఉన్నా లేకపోయినా ఇంతకాలం వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే లాభం లేదన్న భావనలో జగన్‌కు అండగా ఉంటూ వచ్చారు. జగన్ నాయకత్వంలో ఉన్న పార్టీలోనే చాలా మంది కాంగ్రెస్‌ను చూసుకుంటున్నారు. కాంగ్రెస్ కు మద్దతుగా ఉన్న వర్గాలన్నీ గుంపగుత్తగా వైఎస్ జగన్ కు మద్దతు పలకడమే దీనికి సంకేతం. ఇప్పుడు వైఎస్ మరో బిడ్డ కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇస్తున్న కారణంగా వీరంతా మళ్లీ వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో వివిధ కారణాలతో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను మళ్లీ వెనక్కి తెచ్చుకోవడానికి షర్మిలకు అవకాశం వచ్చింది. అయితే ఇది అంత తేలికైన వ్యవహారం కాదు. పూర్తి స్థాయిలో షర్మిల నాయకత్వ సామర్థ్యం చూపించి.. కాంగ్రెస్సే మన పార్టీ అందర్నీ నమ్మించగలగాలి. విభజన హామీలకు గట్టి భరోసా ఇవ్వగలగాలి. తాను తలపడబోయే ప్రత్యర్థుల్లో కుటుంబసభ్యులు ఉంటారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీతోనే ఆమె ఎక్కువ పోరాటం చేయాలి. ఎందుకంటే ఆ పార్టీ నుంచే ఓటు బ్యాంక్ వెనక్కి రావాల్సి ఉంది. ఇందు కోసం షర్మిల కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి రావొచ్చని చెబుతున్నారు. అందులో మొదటిది తాను స్వయంగా కడప పార్లమెంట్ లేదా పులివెందుల అసెంబ్లీకి పోటీ చేయడం. ఎక్కడ పోటీ చేసినా ఖచ్చితంగా కుటుంబసభ్యుల మీదుగానే పోటీ చేయాల్సి ఉటుంది.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంచి దారి అవుతుంది. ఇప్పుడు షర్మిల జగన్మోహన్ రెడ్డి లేదా అవినాష్ రెడ్డిపై పోటీ చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఊపు తీసుకు వచ్చే అవకాశం ఉంది.

# పాలమూరు రెండుసీట్లపై పార్టీల గురి

(మొదటి పేజీ తరువాయి)


కోసం స్కెచ్చ వేసినట్లు సమాచారం. అధికారంలో ఉండడం వల్ల గతంలో బీఆర్ఎస్ పార్టీ రెండు స్థానాలు గెల్చుకుంది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. అధికారం లేకపోవడంతో పాటు, వారి అవినీతి కూడా బద్దలవుతున్న కారణంగా వారిని నమ్మి ప్రజలు ఓటేసే పరిస్థితి లేదు. ఇది గమనించి బిఆర్ఎస్ సిట్టింగులకు మళ్లీ సీటు ఇస్తుందా లేక కొత్త వారికి అవకాశం ఇస్తుందా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల విషయంలో ఉత్సాహం తగ్గింది. ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడాల్సి పరిస్థితి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది కేవలం రెండు సీట్లు మాత్రమే. అందులో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోలేదు. ఓటమి నుంచి కోల్కొని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో రెండు పార్లమెంట్ స్థానాలపై బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది.ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు జిల్లాలోని ఎంపీ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. 2019లో మహబూబ్ నగర్ ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీగా పోతుగంటి రాములు విజయం సాధించారు. ఈ ఇద్దరు ఎంపీలు ప్రజల మెప్పును సాధించడంలో విఫలం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. మహబూబ్ నగర్ ప్రస్తుత ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మళ్లీ పోటీ చేస్తారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు బలమైన అభ్యర్థులను బరిలో దించాలనే యోచనలో బిఆర్ఎస్ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే అధికార కాంగ్రెస్, బిజెపిలు కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేయాలని అధిష్ఠానం సంప్రదించినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై ఆల వెంకటేశ్వర్ రెడ్డి అసక్తి చూపలేదని తెలిసింది. బీఆర్ఎస్ అధిష్ఠానం పరిశీలనలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డి పేర్లు సైతం ఉన్నట్లు తెలుస్తోంది.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎంపీ రాములును మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇదే స్థానం నుంచి పోటీ చేసేందుకు మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. ఇదే సమయంలో కాంగ్రెస్ గట్టి అభ్యర్థలను రంగంలోకి దింపే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ నుంచి బిజెపి మరోమారు మాజీ ఎంపి జితేందర్ రెడ్డిని బరిలోకి దింపవచ్చని అంటున్నారు. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్ని పార్టీల నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపి సత్తా చాటాలనే ప్రయత్నంలో సిట్టింగ్‌ల సీట్లు ఉంటాయా.. ఊడతాయా అంటూ గులాబీ పార్టీలో చర్చ నడుస్తోంది. రెండు సీట్లను గెలుస్తామని కాంగ్రెస్ భరోసాగా ఉంది.

# అయోధ్యలో మరో కీలక ఘట్టం

- గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ట
- శాస్త్రోక్తంగా జలాభిషేకాల నిర్వహణ

**అయోధ్య, జనవరి18 (శ్రీచక్ర) :**

ఈ నెల 22న జరగనున్న 'ప్రాణప్రతిష్ఠాపన' కార్యక్రమానికి ముందు కీలక ఘట్టం చోటుచేసుకుంది. సుమారు 550 ఏళ్ల తర్వాత అయోధ్య రామాలయం గర్భగుడిలో 'రామ్ లల్లా' విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద మంత్రోచ్చారణ, జై శ్రీరామ్ నినాదాల మధ్య గురువారం ఈ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. మైసూరుకు చెందిన శిల్పకళాకారుడు అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 ఇంచుల 'రామ్ లల్లా' విగ్రహాన్ని గుర్భగుడిలో ఉంచారు. కాగా గురువారం వేకువ జామున విగ్రహాన్ని ఆలయంలోకి తీసుకొచ్చారు. ఓ ట్రక్కు ద్వారా తరలించి ఆ తర్వాత క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. కాగా శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టకు సంబంధించిన ఏడు రోజుల వైదిక ఆచారాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అలాగే ఆలయంలో ప్రతిష్ఠించే రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలోకి తీసుకువచ్చారు.ఈ విషయాన్ని శ్రీరామ మందిర నిర్మాణ కమిటీ అధ్యక్షుడు నృపేంద్ర మిశ్రా చెప్పారు. రామ్ లల్లా విగ్రహాన్ని తీసుకురావడానికి ముందే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గురువారం ఆలయంలో తీర్థ పూజ, జల యాత్ర, గంధాదివాస్ వంటి అనేక ఆచారాలు నిర్వహించారు. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టలో భాగంగా నాలుగో రోజున ఉదయం ఔసధాధివస్, కేశరాధివస్, ఘృతాధివాసం, సాయంత్రం ధాన్యాధివస్మృతి కార్యక్రమాలు జరుగుతాయి. శనివారం ఉదయం శర్కరాధివస్, ఫలాధివస్త్రాలు, సాయంత్రం పుష్పాధివాసం నిర్వహిస్తారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చివరి రోజైన ఆదివారం సంప్రోక్షణకు ఒకరోజు ముందు ఉదయం మధ్యాధివాసుల క్రతువు, సాయంత్రం శయ్యాధివాసం జరుగుతాయి. ఇదిలావుంటే అయోధ్యలోని రామ మందిరం ప్రారంభోత్సవం కోసం యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పల్లె నుంచి పట్టణం వరకు అందరి దృష్టి రామాలయం ప్రారంభోత్సవం మీదనే ఉంది. పవిత్ర దినం జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామ మందిరం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం



రాత్రి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లోని క్లాక్ టవర్‌పై లేజర్ లైట్ ద్వారా శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. డెహ్రాడూన్‌లో రద్దీగా ఉండే రోడ్డు మార్గంలో క్లాక్ టవర్‌పై ప్రదర్శించిన శ్రీరాముడి చిత్రాల లేజర్ షో చూపరులను ఆకట్టుకుంది. శ్రీరాముడి చిత్రాలు మాత్రమే కాకుండా, శ్రీరాముడు సీతమ్మ తల్లితో ఉన్న చిత్రాలు, ఆంజనేయస్వామితో ఉన్న చిత్రాలను క్లాక్ టవర్‌పై ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన 47 సెకన్ల వీడియోను ఏఎన్ఐ తన సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో పోస్ట్ చేయగా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి





**పెద్దకడబూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు కృషి చేద్దామని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ పిలుపునిచ్చారు. గురువారం పెద్దకడబూరులో టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి ఇంటి నుంచి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ వరకు గ్రామ పురవీధుల గుండా టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవుళ్లుగా నమ్మి ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి, బడుగు, బలహీన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, మహిళలకు ఆస్థిలో సమాన హక్కులను కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని, ప్రజా పాలనలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బాలనాగిరెడ్డిని మూడు సార్లు ఎమ్మెల్యేగా చేసినా అభివృద్ధి సున్నా అని, మండలాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, దశరథ రాముడు, వీరేష్ గౌడ్, నరసన్న, తలారి అంజి, ముక్కన్న, నాగప్ప, సర్దార్ బాషా, దాసప్ప రెడ్డి, సత్యన్న గౌడ్, యోహాను, జయరాజు, శివ, చంద్ర అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కోసం తెలుగుదేశం ఎప్పటికీ ఉంటుంది




● **కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్**

**కర్నూలు, జనవరి 18(శ్రీచక్ర):**

ప్రజలకు సేవ చేసేందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.టి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అక్షయ బ్లడ్ బ్యాంకులో టి.జి భరత్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బి.టి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ఓ చరిత్ర అన్నారు. ఆయన పరిపాలనలో పేద ప్రజలందరికీ న్యాయం జరిగిందన్నారు. ఇక రానున్న ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజల కోసం ఆయన ఎన్నో మంచి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ లాంటి గొప్ప నాయకులు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారన్నారు. వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో ఎప్పుడూ రక్తదానం చేయనివారు సైతం స్వతహాగా ముందుకొచ్చి రక్తదానం చేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ పనైపోయిందని అంతా అనుకున్నారని.. ఎన్ని ఓటములు ఎదురైనా తట్టుకొని ఎదురొడ్డి ప్రజల కోసం పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు పార్టీలోని ఎంతో మంది నాయకులను ఆయనలాగే నిబద్దతతో పనిచేసేలా తీర్చిదిద్దారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలిస్తేనే ప్రజలకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి మళ్లీ అధికారంలోకి రాబోతుందన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతో తాము ఎన్నికలకు వెళుతున్నట్లు చెప్పారు. ఏ తప్పు చేయని చంద్రబాబును జగన్ జైల్లో పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగరాజు యాదవ్, కె.యి జగదీష్, పోతురాజు రవి, కె.వి సుబ్బారెడ్డి, కార్పోరేటర్లు పరమేష్, పద్మలతారెడ్డి, మన్సూర్ ఆలీఖాన్, సోమిశెట్టి నవీన్, లక్కీటూ గోపి, అబ్బాస్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, గున్నామార్క్, రామాంజనేయులు, దేవా, మహిళా నాయకురాలు ముంతాజ్, విజయలక్ష్మి, జనసేన నేత పవన్, టిడిపి నేతలు ఏసు, మోతిలాల్, చేపల రమేష్, బాలు, సురేష్, పెంచలయ్య, టిడిపి నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రికెట్ విజేతగా మేకడోణ జట్టు



**పెద్దకడబూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

ఆడుదాం ఆంధ్రా పోటీలలో భాగంగా పెద్దకడబూరులోని జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కంబదహాల్, మేకడోణ సచివాలయాల జట్ల మధ్య జరిగింది. మ్యాచ్ ను ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓఆర్డీ జనార్ధన్, ఎంఈఓ - 2 రామమూర్తి ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని హితవు పలికారు. ఫైనల్ మ్యాచ్ లో కంబదహాళ్ జట్టుపై మేకడోణ జట్టు విజయం సాధించి, మండల స్థాయిలో క్రికెట్ విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# బాల్యదశ నుండి క్రీడల్లో పాల్గొనాలి : డాక్టర్ శంకర్ శర్మ



**కర్నూలు స్పోర్ట్స్, జనవరి 18 (శ్రీచక్ర) :**

విద్యార్థులు బాల్యదశ నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమ శిక్షణ గల పౌరులుగా ఎదుగు తారని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్ర లాజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. స్థానిక పెద్ద మార్కెట్ వద్ద ఉన్న నగర పాలక సంస్థ పార్కులో ఏర్పాటు చేసిన తైక్వాండో పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు తైక్వాండో సాధనకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ తైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల దేహాదారుఢ్యం పెరగడంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. దేశ భవిష్యత్తు నేటి బాలలపైనే ఆధారపడి ఉంటుందని వారు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడలు చక్కటి సాధనమని కొనియాడారు. విద్యార్థులు చక్కని ఆహారపు అలవాట్ల ద్వారా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఎంచుకున్న క్రీడల్లో చక్కగా రాణించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, క్రీడాకారాలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం



**పెద్దకడబూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులకు,ఉప సర్పంచులకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఈఓఆర్డీ జనార్ధన్, శిక్షకులు శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరంలో రాబోయే నిధులు, చేయాల్సిన ఖర్చులకు సంబంధించి ప్రణాళికలపై వివరించారు. పంచాయతీ నిధులలో 40 శాతం వీధి రోడ్లు, డ్రైనేజీ, ఇతర పనులు, మిగిలిన 60 శాతంలో 30 శాతం పారిశుధ్యానికి, 30 శాతం తాగునీటికి తప్పనిసరిగా నిధులను వినియోగించుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్తమ్మ, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, పీ ఆర్ ఏఈ మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో స్మార్ట్ మీటర్లు అమర్చితే పగలగొడతాం




**పెద్దకడబూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లను బిగిస్తే పగలగొడుతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనయ్య హెచ్చరించారు. గురువారం పెద్దకడబూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి విద్యుత్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అంగీకారం తెలపకుండా రైతులపై విద్యుత్ భారాన్ని మోపాలనే ఉద్దేశంతో 2022లో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు తెచ్చిందని ఆరోపించారు. ఈ బిల్లును బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వాలు కూడా వ్యతిరేకించాయని గుర్తు చేశారు. వ్యవసాయ పంపు మెట్లకు మీటర్లను బిగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు 200 రూపాయలు వచ్చే బిల్లు విద్యుత్ మీటర్లను బిగిస్తే దాదాపు 4000 వేల రూపాయలు వస్తుందన్నారు. విద్యుత్ మీటర్లను బిగించి రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించొద్దన్నారు. విద్యుత్ మీటర్లను బిగిస్తే సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను పోగుచేసి ధ్వంసం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, నాయకులు రహిమాన్, మహ్మద్ హుస్సేన్, రంగస్వామి, వెంకటరాముడు, వీరేష్, రామాంజి, తలారి బాబు, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

# మత ఘర్షణలు ప్రేరేపిస్తున్న సందీప్ కుమార్ మాదిగపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కర్నూలు, జనవరి 18(శ్రీచక్ర):**



కర్నూలు సమీపంలోని పెద్దపాడు గ్రామ పరిధిలో గల ప్రాంతంలో తమ సొంత స్థలంలో హిందువులు వ్యాపారాలు చేసుకుంటున్న స్థలాల పక్కన గల ప్రభుత్వ స్థలాలలో కొట్టాలు వేసి జన సంచారం లేని చోట చర్చిలుగా మార్చి బ్లాక్మెయిల్ చేస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న పాస్టర్ గా చలామణి అవుతున్న సందీప్ కుమార్ మాదిగపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లె పోగు ప్రతాప్ డిమాండ్ చేశారు. గురువారం కర్నూల్ లో పాత బస్టాండ్ లో గల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లె పోగు ప్రతాప్ మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలుగా పెద్దపాడు ప్రాంతంలో అక్రమంగా ప్రభుత్వ భూమి లో కొట్టము వేసి చర్చి అని బోర్డు పెట్టి తనంతట తానే కూల్చివేసుకుని హిందూ వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకుంటున్న సంఘటనలు నిరంతరం చేస్తున్నారు. హిందూ వ్యాపారస్తులు ప్రశ్నిస్తే ఎస్సీ ఎస్టీ కేసులు పెడతామని భయపెడుతున్నారనీ.. స్థానికేతరుడైన సందీప్ కుమార్ మాదిగ పై, అతని వెనుక ఉన్న క్రైస్తవ మాఫియా పై ప్రభుత్వ అధికారులు విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తున్న నాలుగో పట్టణ సీ.ఐ శంకరయ్య పై నిరాధారణమైన ఆరోపణలు చేస్తే హిందూ ఎస్సీ ఎస్టీ సంఘాలతో,కుల సంఘాలతో, హిందూ ధార్మిక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హిందూ ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి నాయకులు త్రినాథ్, శివ, క్రాంతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అనుభవంలో ఉన్న దిబ్బలు, వరిగడ్డి వాముల స్థలాలను వారికే కేటాయించాలి

● ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**కడప సిటీ, జనవరి 18 (శ్రీచక్ర) :**

కడప నగరంలోని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గాలి చంద్ర మాట్లాడుతూ, గత వంద సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్న దిబ్బలు, గడ్డివాముల స్థలాలను వారికే కేటాయించి పేద రైతులకు న్యాయం చేయాలని అన్నారు.ఆయన రైతు సంఘం తరపున స్థానిక రైతులతో కలిసి నిరసన తెలియజే సారు. పిమ్మట ఎమ్మార్వో శివరామిరెడ్డి నీ కలిసి విషయం వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన ఉద్దేశించి, కామ్రేడ్ గాలి చంద్ర ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ సుబ్బారెడ్డి , పోతిరెడ్డి భాస్కర్లు మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా రైతులు ఒక సెంటు రెండు సెంట్లు ల లో వరిగడ్డివాములు దిబ్బలను వేసుకుంటూ వారి కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉంటే, కొంతమంది అధికార పార్టీ నాయకులు రైతులకు అన్యాయం చెయ్యాలని చూస్తూ నారు. రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని ఈ ప్రభుత్వం స్థలాలను కబ్జా చేయాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి కేవలం తగదన్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో విచారించి, గత వందల సంవత్సరాలుగా అనుభవంలో ఉండి దిబ్బలు, గడ్డివాము లతో దాదాపు 20 మంది రైతులు జీవనాధారం సాగిస్తూ ఉంటే వారిని ఇబ్బందులు కు గురి చేయడం అన్యాయం అన్నారు. ఈ మధ్యకాలంలోనే రామచంద్రాపురం ప్రజలకు సంబంధించిన స్మశాన వాటికను కబ్జా చేయాలనే ప్రయత్నంలో భాగంగా ఫాతిమా మెడికల్ కళాశాల వారు స్మశానము ఇక్కడ వద్దు అనే అభిప్రాయంతో గ్రామంలో కొంతమంది అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై స్మశాన స్థలం కూడా కొనుగోలు పేరుతో కబ్జా చేయాలని ప్రయత్నాలు జరుగుతు నా యి.ఈ కార్యక్రమం కు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం ,ఏపీ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, పి.చంద్రశేఖర్ రెడ్డి, డి హెచ్ పి ఎస్ కార్యదర్శి కానగల మునెయ్య, రామచంద్రపురం బాధిత రైతులు ఎమ్మార్వో కలిసిన వారిలో ఉన్నారు.

## డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి వచ్చే స్వార్థపరులను ఓడించండి

● కర్నూలు టిడిపి ఇంఛార్జి టి.జి భరత్



**కర్నూలు, జనవరి 18(శ్రీచక్ర):**

డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి వస్తున్న నాయకులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని 10వ వార్డు పింజరి వీధిలో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని.. జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్‌తో కలిసి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో కులం, మతం అంటూ కొందరు ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. అయితే ప్రజలు కుల, మత రాజకీయాలు చేసే వ్యక్తుల ఉచ్చులో పడొద్దని ఆయన కోరారు. తమ కుటుంబం డబ్బు కోసం కాకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉందన్నారు. కర్నూల్లో ఎవ్వరిని అడిగినా తన తండ్రి టి.జి వెంకటేష్ గురించి మంచిగానే చెబుతారన్నారు. ఎందుకంటే ఆయన గురించి చెడుగా చెప్పేందుకు ఏమీ లేదన్నారు. తమకు, ఇతర నాయకులకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించాలని భరత్ కోరారు. ఇక కర్నూల్లో పారిశుధ్యం పడకేసిందన్నారు. పరిశుభ్రత లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరైన నాయకుడు లేనందునే ప్రజలకు ఈ కష్టాలు వచ్చాయన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి, కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ప్రజలందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటారని భరోసా ఇచ్చారు. స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అందరికీ అవకాశం ఇచ్చినట్లే తనకు కూడా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుంటుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్ మాట్లాడుతూ ఎన్నికల్లో కులం, మతం చూడొద్దన్నారు. తనతో సహా కర్నూల్లో ఉన్న ముస్లిం నాయకులు.. హఫీజ్ ఖాన్‌కి మద్దతు ఇస్తే.. ఆయన ముస్లిం మైనార్టీలందరితో పాటు ప్రజలను సైతం మోసం చేశారన్నారు. ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో స్వార్థపరులను నమ్మొద్దని.. నిజాయితీగల టి.జి భరత్‌ను గెలపించాలన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జియా, కలీం, హమీద్, సల్మాన్, ఇమ్రాన్, ఇంజార్, మహాలక్ష్మి, సాలీబీ, హైమావతి, మెహబూబ్, ఇమ్రాన్, సులేమాన్, మోయిన్, జనసేన నేతలు నాగరాజు, అనితశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు నందమూరి తారక రామారావు

**ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**



తెలుగుజాతికి వన్నె తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి తెలిపారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గవిని సర్కిల్ నందు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగుజాతికి వన్నె తెచ్చి జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి, నవరస నటనా సార్వభౌమూడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు మార్గదర్శకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు రక్షణ ఎక్కడ

- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు రక్షణ కరువైందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సామాన్య ప్రజలు, వ్యాపారస్తుల మీద పోలీసులు తనిఖీలు చేస్తూ ఎన్నికల కోడ్ రాకమునుపే అధిక నగదు వుందనే సాకుతో వారి వద్ద వున్న నగదును స్వాధీనం చేసుకోవడం బాధాకరమన్నారు. ఒక వ్యక్తి కుమార్తె వివాహం కోసం బంగారు కొనేందుకు తెచ్చిన నగదును స్వాధీనం చేసుకున్నారని, ఆ వివాహం ఎలా జరుగుతుందని అయన భావోద్వేగానికి గురయ్యారు. ఇవన్నీ ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే రాచమల్లు ఆదేశాల మేరకే జరుగుతున్నాయని, మళ్లీ ఆయనే వ్యాపారస్తుల పక్షాన నిలిచినట్లు వ్యవహరించడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఇంతటి దుర్మార్గ పాలన గత ఎన్నడూ లేదన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు రక్షణ కరువైందని వాపోయారు. ఇకనైనా ఈ చర్యలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు బాషా, పీరయ్య, అబ్దుల్ గఫార్, బొర్రా రామాంజనేయులు, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19న నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి - యుటిఎఫ్ పిలుపు




**కడప సిటీ, జనవరి 18 (శ్రీచక్ర) :**

ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపులో అలసత్వాన్ని నిరసిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్, పిలుపుమేరకు కడప మహావీర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిరసన ప్రదర్శన. జనవరి 19న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా,జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. గురువారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు బకాయి పడ్డ ఆర్థిక బకాయిలను సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నారు. అయినా నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ, న్యాయ బద్ధమైన ఆర్థిక బకాయిల చెల్లింపు చేయకుండా ఉద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారని వారు ఆరోపించారు.అందుకు నిరసనగా చెవిలో పూలతో శుక్రవారం ఉదయం 10 గంటల కు కడప మహావీర్ సర్కిల్ నుండి కలెక్టరేట్,డిఈఓ కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించి,కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై రవికుమార్,జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్,ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్,నాయకులు జి వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, శివశంకర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులు ప్రతి విషయంలో తనను విమర్శించడం సరికాదు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**



బొల్లవరం దగ్గర నుండి మునిసిపల్ స్కూల్ వద్ద వరకు మంచి నీటి సదుపాయం కొరకు సమయం తీసుకొని పైపు లైన్ పనులను పూర్తి చేశామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విజయకుమార్ సర్కిల్ నందు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లవరం దగ్గర నుండి మునిసిపల్ స్కూల్ వద్ద వరకు మంచి నీటి సదుపాయం కొరకు సమయం తీసుకొని పైపు లైన్ పనులను అదనపు రుణాలతో పద్ధతి ప్రకారం పైప్ లైన్ పనులు పూర్తి చేశామని వివరించారు. బొల్లవరం దగ్గర నుండి రాజీవ్ సర్కిల్ వద్ద వరకు రోడ్లు శుభ్రం చేశామని, గ్యాంగ్ వర్కర్ ల ద్వారా ప్రతి వారం ఇలా వీధులు అన్ని శుభ్రం చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యర్థుల విమర్శలు ఎన్ని చేసినా తాను అభివృద్ధి వైపే దృష్టి సారుస్తానని తెలిపారు. బుశెట్టీ రాము అంగడిపై ఇన్కమ్ టాక్స్ దాడి చేస్తే, ఆ దాడి తానే చేయించానని అనడం విడ్డూరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఘటన జరిగిన తరువాత స్పందించిన ఏకైక ఎమ్మెల్యే తానే అని తెలిపారు. ఎగ్జిబిషన్ లో దోశ 2 రూపాయలు పెంచినా ప్రతిపక్ష నాయకులు దానికి తానే కారణం అనడం హాస్యాస్పదమన్నారు. ప్రొద్దుటూరు లో అసాంఘిక కార్యక్రమాలు తానే నిర్వహిస్తున్నానని అంటున్నారని, తనను అవినీతిపరుడు, ఆశావహుడు అన్నారని, కానీ ఎమ్మెల్యే గా తనకు గౌరవం ఇచ్చింది ప్రజలే అని వివరించారు. సీఎం, ప్రజల ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, కమిషనర్ వెంకట రమణయ్య, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## బొజ్జవారిపల్లె మసీదు అభివృద్ధిలకు ఎమ్మెల్యే రాచమల్లు సొంత నిధులు



**ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు రూరల్ మండలంలోని బొజ్జవారిపల్లె గ్రామంలో ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అభివృద్ధి పనులకు 5 లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. గురువారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని బొజ్జవారిపల్లె గ్రామాన్ని 29 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బొజ్జవారిపల్లె గ్రామంలో నెలకొన్న కొన్ని సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ నిధులతో పనులు చేయాలంటే ఆలస్యం అవుతుందన్న ప్రజల అభ్యర్థన మేరకు బొజ్జవారిపల్లె గ్రామంలో ఉన్న మూడు మసీదుల్లో అభివృద్ధి పనులకు 5 లక్షల రూపాయల సొంత నిధులను గ్రామస్తులకు అందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక బొజ్జ వారిపల్లె గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు .ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు ఈ ప్రభుత్వం కల్పించిందని ఆయన వివరించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగానే తనను డ్వాక్రా గ్రూపు నుంచి తొలగించారు




**ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

తనను అన్యాయంగా డ్వాక్రా గ్రూపునుంచి తొలగించారని చౌడూరుకు చెందిన దుర్గ స్వయం సహాయక సంఘం రెండవ లీడర్ మందగిరి జయలక్ష్మి గురువారం ప్రెస్లాబ్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. గత 15 ఏళ్లుగా తాను గ్రూపులో క్రమం తప్పకుండా బ్యాంకు రుణాలు చెల్లిస్తున్నాన్నారు. యానిమేటర్ ఇమాంబి, గ్రూప్ ఫస్ట్ లీడర్ వెంకటలక్షుమ్మలు కుట్ర పూరితంగా తనను సంఘం నుంచి తొలగించారని పేర్కొన్నారు. తన స్థానంలో మరోకరిని నియమించుకుని బ్యాంకు రుణాలు తీసుకున్నారన్నారు. తనను ఎందుకు తొలగించారో చెప్పడం లేదని దీనిపై డ్వామా పీడీ, కలెక్టరుకు స్పందనలో ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గ్రూపులో కొనసాగించడానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తనను తొలగించిన యానిమేటర్, గ్రూపు మొదటి లీడర్ పై చర్యలు తీసుకోవాలన్నారు.

# పోలీసులు ప్రజలు, వ్యాపారుల విషయంలో తొందరపాటు వద్దు

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :

ఎన్నికల కోడ్ రాక మునుపే పోలీసులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన బంగారు అంగళ్ళ కూడలి వద్ద షామియానా వేసి మరీ ఆయన నిరసన వ్యక్తం చేస్తూ, ఇకనైనా వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వ్యాపారులు, వర్తకులు బిక్కుబిక్కుమంటూ వ్యాపారాలు చేస్తున్నారని, కాపుకాసి మాటు వేసి మరి పోలీసులు తనిఖీల పేరుతో వ్యాపారస్తులను వేధించడం సరికాదన్నారు. సామాన్యుల దగ్గర నుండి వ్యాపారస్తుల వరకు పోలీసుల తనిఖీలు పెద్ద సమస్యగా మారిందని, కరోనా తర్వాత వ్యాపారాలు పొంచుకున్నాయని ఆనందించే లోపు, రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు వ్యాపారస్తులను బెంబేలెత్తిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి బంగారు అంగళ్ళు, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద తనిఖీలు చేపట్టడం ఏమిటని ఎమ్మెల్యే రాచమల్లు పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు తనిఖీలు ఆపకపోతే వ్యాపార వాణిజ్య వర్తక సంఘాలు సామూహికంగా బంద్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన హెచ్చరించారు. బాధ్యత గల ప్రభుత్వమే సమస్యను సృష్టిస్తే ఎలా అంటూ, వరుస దాడుల నేపథ్యంలో వ్యాపారులలో ఆందోళన మొదలైందని, రాజకీయ వర్గాలకు చెందిన నాయకుల వాహనాలను పోలీసులు తనిఖీ చేయాలని, వ్యాపార వర్తకులను వేధించవద్దంటూ ఆయన హితవు పలికారు. త్వరలో ఈ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని, పోలీసులు వ్యాపారస్తులకు సహకరించి ఎన్నికల కోడ్ నియమ నియమావళి వచ్చేవరకు తనిఖీలు ఆపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలపై పోలీసు అధికారులు వివరణ ఇవ్వాలని ఆయన కోరుతూ, తాను నిరసన తెలుపుతున్న ప్రాంతానికి పట్టణ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సిఐలను పిలిపించి వారి వివరణ తీసుకున్నారు. శుక్రవారం విజయవాడలోని డీఐజీ కార్యాలయానికి వెళ్లి సమస్యను తెలియజేయనునట్లు తెలిపారు. అనంతరం అక్కడికి విచ్చేసిన వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ సిఐ లకు ఆయన పరిస్థితి వివరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, వ్యాపార, వర్తక సంఘాల అధ్యక్షులు, సభ్యులు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు

ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగువాడి కీర్తిని దేశం నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వవర్ధంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక పొట్టిపాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నాయకులు నంద్యాల కొండారెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘన నివాళులర్పిస్తున్న టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు, జనవరి 18 (శ్రీచక్ర) :

మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా గురువారం ప్రొద్దుటూరు లోని సీనియర్ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కలిసి భారీ ఎత్తున ఎన్టీఆర్ చిత్ర పటానికి అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి ముక్తియర్, పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ రాజుపాలెం ఎంపీపీ శెట్టి పల్లి ప్రభాకర్ రెడ్డి, సినీ హబ్ అధినేత రాజేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ కు ఘన నివాళు లర్పిస్తున్న టిడిపి కడప నాయకులు ఆర్ మాధవి




కడప సిటీ, జనవరి 18 (శ్రీచక్ర) :

మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం కడప పట్టణంలోని లోని సీనియర్ రాష్ట్ర నాయకులు ఆర్ పద్మ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కలిసి, కడప పట్టణం నడిబొడ్డున గల దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గరికి తరలి వెళ్లి, ఆమె గ్రహాన్ని పూలమాలతో సత్కరించి భారీ ఎత్తున అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో గల టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



సంగం, జనవరి18 (శ్రీచక్ర) :

ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి మండలములో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు పాల్గొని ఈ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రమైన సంఘం ఎన్టీఆర్ జంక్షన్ నందు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్. మాజీ ప్రచార కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి. తలుపురుపాడు సర్పంచ్ బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు. నందమూరి తారక రామారావు గారి 28వవర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు నిర్వహించారు. రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా చేజర్ల మండలంలోని వెంకటేశ్వర పార్టీ నాయకులు ఈ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## చేజర్లలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



సంగం, జనవరి18 (శ్రీచక్ర) :

మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్లో గురువారం ఉదయం 11 గంటలకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రావి పెంచల రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనరసా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పెద్ద సంఖ్యలో సుమారు 35 మంది పైగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళి కన్నబాబు హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ నీతి నిజాయితీతో రాష్ట్రాన్ని పాలించి ఎంతోమంది నాయకులను రాజకీయంలో అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కుటుంబం రాజకీయంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు మీద ఎలాంటి అవినీతి మచ్చ లేదని పేర్కొన్నారు.. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సహజ వనరులన్నీ దోచుకొని ప్రజల సొమ్మును కాజేస్తుందని విమర్శించారు. జగనన్న శాశ్వత బూ హక్కుపై.. పలు విమర్శలు చేశారు. అలాగే రావి పెంచల రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని తెలియజేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. కాగా అచ్చాల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. దేశంలో నందమూరి తారకరామారావు ప్రత్యేక గుర్తింపు పొందినారని కొనియాడారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచకంగా పాలిస్తుంది అన్నారు. ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసి అనిచివేయాలని చూస్తుందని తెలియజేశారు. ప్రజల్లో మార్పు వచ్చిందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు తద్యం అనే జోష్యం చెప్పారు. అలాగే వేడుకలకు విచ్చేసిన వారందరూ అన్నదానం చేశారు మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాలకృష్ణ లోకేష్ బాబు అభిమానులు హాజరయ్యారు. పలువురు కన్నబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు మోదేపల్లి పెంచలనాయుడు నోటి వెంకట్రామిరెడ్డి కొండా సుధాకర్ రెడ్డి తిరుమలరెడ్డి సీతారామరెడ్డి తిరుపతి నాయుడు అచ్చాల సుబ్బారెడ్డి రామానాయుడు రావి కృష్ణారెడ్డి అరవ గోపిరెడ్డి గడ్డం వెంకటరమణారెడ్డి పెంచలయ్య తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జై జనం పార్టీ మొదటి ఆవిర్భావ సభ..



ఒంగోలు, జనవరి 18 (శ్రీచక్ర) :

ఒంగోలులోని అంబేద్కర్ గ్రంథాలయం నందు జై జనం పార్టీ ఆంధ్రప్రదేశ్ మొదటి ఆవిర్భావ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా బత్తిన రాంబాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది .. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపద్యక్షులు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా పేదరిక నిర్మూలన చెయ్యాలన్న, నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలన్న.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలంటే, మండిపోతున్న నిత్యవసర సర్కిల్ ధరలు తగ్గించాలంటే, సంపూర్ణ మధ్యపాద నిషేధం చేయాలంటే, మీ పిల్లలకు ఉచిత విద్య ఉచిత కార్పొరేట్ వైద్యం అందించాలంటే ఆంధ్రప్రదేశ్లో పేద పార్టీ అయిన జై జనం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ ను రానున్న ఎన్నికల్లో మీ ఓటుతో గెలిపించాలని, పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రజలందరూ అందరం కలిసికట్టుగా పనిచేయాలని జై జనం పార్టీ ని ప్రజలు ఆదరించాలని కోరినారు.. ఈ కార్యక్రమంలో జై జనం పార్టీ నాయకులు చెల్లి బాలకృష్ణ, పేముల యోహాను, కనమాల జయ కుమార్,బొమ్మల శ్రీకాంత్, షేక్ జిలాని, చప్పిడి కోటేశ్వరరావు, వాచేపల్లి నాగార్జున,తెలగతోటి సుబ్బారావు, మన్న%శీ%రమేష్ బాబు, లింగంగుంట శంకర్, నూక తోటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమ టిడిపి ధ్యేయం



జలదంకి, సంగం, జనవరి18 (శ్రీచక్ర) :

కార్యకర్తల సంక్షేమ టిడిపి ధ్యేయం అని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. జలదంకి మండలం కమ్మవారిపాలెం లో నివసిస్తున్న కమ్మ విజయమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురై మృతి చెందారు. స్థానిక నేత పచ్చ పెంచలనాయుడు ఉదయగిరి మాజీ శాసనసభ్యుల బొల్లినేని వెంకట రామారావు దృష్టికి తీసుకుని వెళ్లడంతో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కార్యకర్తల సంక్షేమ నిధి కింద 100రూపాయల సభ్యత్వం కలిగి ఉన్న కమ్మ విజయమ్మకు రెండు లక్షల రూపాయల చెక్కుని ఇవ్వటం జరిగింది. ఈ చెక్కును ఎన్టీఆర్ వర్ధంతి సందర్భముగా బొల్లినేని వెంకట రామారావు చేతుల మీదుగా విజయమ్మ భర్త కమ్మ మాల్యాద్రి కి అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ మధురెడ్డి, నియోజకవర్గం రైతు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి, మందపల్లి మాల్యాద్రి, రవి, సుబ్బారెడ్డి, శేషారెడ్డి, వేగురి రఘు, సుధీరబాబు, రవి పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
నెల్లూరు/రాజమండ్రి

# తెలుగుజాతి ఆరాధ్య దైవం ఎన్టీఆర్..!

- ప్రజల కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్
- ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు..
- జలదంకిలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు.
- రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయమే లక్ష్యం..
- జలదంకి మండలం టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి..



**జలదంకి, సంగం, జనవరి18 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం జలదంకి లోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళ డానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్న యువతకు ఎన్టీఆర్ ఒక మార్గదర్శి అని, వారి ఆశయాలు, ఆలోచనలు ఎప్పుడు ప్రజల అభివృద్ధికే అని ఆయన అన్నారు. అలాగే, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి యువతరం ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి మాలాద్రి యాదవ్, పచ్చ పెంచల నాయుడు, టిడిపి ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉప్పుటూరి సుధీర్ బాబు, ఐ టి డిపి అధ్యక్షులు ఏపూరి రఘు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి,నారాయణ యాదవ్, పులుగుంట మహేంద్ర రెడ్డి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ : డా. చప్పిడి




**కరప, జనవరి 18 (శ్రీచక్ర) :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన దివంగత నేత ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెచప్పుడని టిడిపి నేత బాధ్యత చప్పిడి వెంకటేశ్వరరావు కొనియాడారు. ఈమేరకు గురువారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరు గ్రామం నందు పండురు మాజీ సర్పంచ్ మావిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా. చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ తెలుగు భాష తెలుగు జాతి ఉన్నన్నాళ్ళు రామారావు ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని తెలుగుజాతిని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదని పేదలకు కిలో 2రూ.ల బియ్యం ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన దేవుడు అని అన్నారు. నులుకుర్తి మాట్లాడుతూ పార్టీ స్థాపించిన 9నెలలలోనే అధికారంలోకి రావడం అంటే అది కేవలం ఎన్టీఆర్ వల్లనే సాధ్యం అని అందుకే ఆయన బౌతికంగా మనమధ్య లేకపోయినా ప్రతిఒక్కరికి ఆయన ఆరాధ్యదైవం అని అన్నారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పండూరు మాజీ సర్పంచ్ గుమ్మల్ల శ్రీనివాసు, గుమ్మల్ల వీరబాబు, గుమ్మల్ల వెంకన్న, కర్రి వెంకటరమణ, నందిపాటి వెంకటరమణ,నందిపాటి త్రిమూర్తులు, గరగ శ్రీను, బైరా శ్రీను, గౌతు బూరయ్య,తలాటి కృష్ణ,తుమ్మల నారాయణమూర్తి, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు మంజూరు





- ఒక్కొక్క కుటుంబానికి 50 సెంట్లు భూమిని పంపిణీ
- 2005 భూ పంపిణీ కార్యక్రమం జరిగింది

**సంగం, జనవరి18 (శ్రీచక్ర) :**

తమకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న మనీ బాధితులు తోకల సీనమ్మ భర్త నారాయణ. ఉక్కాల వరలక్ష్మి. భర్త జైపాల్. ఉక్కాల రమణమ్మ భర్త వెంకటాద్రి. దారా దొరసానమ్మ భర్త వెంకటాద్రి. తుల్లిబిల్లి చిన్నమ్మ. భర్త వెంకటేశ్వర్లు. భర్త ఆదిశేషయ్య బాధితులు తెలిపారు. వీరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిరుపేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుడు నెల్లూరు జాయింట్ కలెక్టర్ కోర్టులో తమకు స్వాధీనమైనదని నిరుపేదలకు ఇచ్చిన భూముల్లో మమ్ములను సాగుని ఆపేసి హవా సాగిస్తున్నారని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ పాలన సాగే సమయంలో నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సంఘం మండలం అప్పుడు కోవూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న సమయము. నియోజకవర్గంలో పోలమరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో భూ పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఆ సమయంలో సంఘం మండలంలోని తరుణవాయి గ్రామ పంచాయితీ పరిధిలో మజీర గ్రామమైన వుడ్ హౌస్ పేట గ్రామానికి చెందిన 30.కుటుంబాల నిరుపేద దళి తులకు 50. సెంట్లు భూమిని పంపిణీ చేశారు.అని తెలిపారు. ఆ భూమికి డి ఫారం పట్టా. పట్టాదారు పాస్ బుక్కు.ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2005 సంవత్సరంలో ఈ గ్రామానికి చెందిన 30 మందికి పట్టా 443. సర్వే నంబర్412/2. మెట్ట భూమి 50 సెంట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పేదలు అప్పటినుండి 2015 16 వరకు ఆ భూమిని సాగు చేసుకుంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో ఆక్రమణదారుడు తనకు కోర్టు పరంగా భూమి సొంతం అయిందని ఎవరన్నా దిగితే మీపై కేసులు పెడతామని అక్రమణా దారుడు తమను బెదిరించటం జరుగుతుందని బాధితుల తెలుపుతున్నారు. రెవెన్యూ అధికారులు అక్రమ దారులని పిలిపించి అతని వద్ద ఉన్నటువంటి వివరాలు సేకరించాలని బాధితులు కోరుతున్నారు. నిజమైన దళిత కుటుంబాలకు చెందిన వారిని వీధిన పెట్టినందుకు ఆయనపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఈ విషయంపై సంఘం మండలం తాసిల్దారు నాగరాజును వివరణ కోరగా.. రెవెన్యూ పరంగా ఆన్లైన్ ద్వారా కోర్టుకు సంబంధించినటువంటి ఎటువంటి ఆధారాలు లేవని ఆయన తెలిపారు. ప్రస్తుతం మండలంలో రి సర్వే జరుగుతుంది కనుక బాధితులంతా వారి వద్ద ఉన్న ఆధారాలు తీసుకొచ్చి వాళ్ల పేర్లను నమోదు చేసుకుంటే సహాయం చేస్తామని రెవెన్యూ తాసిల్దార్ నాగరాజు తెలిపారు. అయినా ఈ పొలాలకు సంబంధించి తమ సిబ్బంది చేత విచారణ జరిపించి తగిన ఆధారాలు తో ఉన్నవారికి న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎవరు పేరుమీద ఉన్న వారిని కూడా పిలిపించి నివేదిక తీసుకుంటానని తెలిపారు.

# అంతర్ కళాశాల మహిళా క్రికెట్ పోటీలకు గోపన్నపాలెం విద్యార్థులు టీం ఎంపిక

**దెందులూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**




క్రీడాకారులు సంబంధిత క్రీడలో నైపుణ్యం పెంపొందించుకునేందుకు నిత్యం సాధన చేస్తూ క్రీడల్లోనే మెలకువలు తెలుసుకుంటూ కఠోర దీక్షతో ముందుకు వెళ్లాలని గోపన్నపాలెం శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతానియేల్ అన్నారు. గురువారం మండలంలోని గోపన్న పాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఆవరణలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి కి చెందిన టీం ఎంపిక కార్యక్రమం డాక్టర్ నతానియల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెలాఖరులో తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో జరిగే సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ మహిళా క్రికెట్ తరఫున టీం పాల్గొంటుందని నతన్యాలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు సీనియర్ ఉపాధ్యాయుడు ఎం సాయి గణేష్, టి భవాని ల పట్టుదలతోనే విద్యార్థులు ఈటీం కి సెలెక్ట్ అయ్యారని నతానియేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సూపర్డెంట్ పతాంజలి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్లు విడుదల

**దెందులూరు, జనవరి 18 (శ్రీచక్ర) :**



రాష్ట్రంలోనే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా అమ్మలను కన్నా పెద్ద అమ్మగా పేరుపొందిన గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకుని ఏర్పాటు చేయడం జరిగిందని తప్పనిసరిగా ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తూనే ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని శ్రీ గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంటా కోటేశ్వరరావు, పెద్ది శెట్టి నాని, గంట సుబ్బారావు, పెద్దిశెట్టి బసవయ్య, సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు తోట అచ్చయ్య లతో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యుల తో కలిసి దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్బాయా చౌదరి మాట్లాడుతూ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను పూర్తిస్థాయి విజయవంత చేసేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని కోరిన కోరికలు తెచ్చే అమ్మవారు తన నియోజకవర్గంలో ఉండడం తాను పూర్వజన్మలో చేసుకున్న సుకృతంగా అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పులను వక్రీకరించడం తగదు

- తోట సీతారామలక్ష్మి



**భీమవరం, జనవరి 18 (శ్రీచక్ర) :**

అత్యుత్తమ న్యాయస్థానాల న్యాయమూర్తుల తీర్పులను వక్రీకరించడం తగదని రాజ్యసభ మాజీ సభ్యురాలు పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు.కోర్టు తీర్పులను కొన్ని పత్రికలు టీవీ ఛానల్స్ వక్రీకరించి దిగజారుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయన్నారు.చంద్రబాబుపై పెట్టిన స్కిల్ కేసులో నేటి వరకు 5 పైసలు అవినీతి కనీస ఆధారాలను కూడా సిఐడి నీరుపించలేక పోయిందని గతంలో జగన్ తల్లిదండ్రులు కూడా చంద్రబాబుపై తప్పుడు కేసులు వేసి నిరూపించలేక పోయారని విమర్శించారు.కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ ప్రకటనలు చేస్తున్న ఏఏజి పొన్నవోలు వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం మన్నారు.కోడి కత్తి కేసులో జగన్ ఐదేళ్లుగా కోర్టులకు హాజరు కాకుండా దళిత యువకుడునీ జైల్లో మగ్గ పెడుతున్నారని 32 కేసులలో 3500 వాయిదాలు జగన్ ఎలా పొందగలిగారని ప్రశ్నించారు.2004 సంవత్సరములో ఇల్లు అమ్ముకునే పరిస్థితిలో ఉన్న జగన్ 4 లక్షల కోట్లకు ఎలా ఎగబాకిందని ఇలాంటి ముఖ్యమంత్రి ప్రపంచంలో ఎక్కడా లేరని అబద్ధాలు హత్య అరాచకాలు ఆర్థిక కుంభకోణాలు వ్యవస్థల మేనేజ్మెంట్లలో జగన్ మించిన వారు లేరన్నారు.



# షోకాజు నోటిసులకు సమాధానం ఇస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

- తమ సమస్యలకు పరిష్కారం చూపాలి

**కోట, జనవరి 18 (శ్రీచక్ర) :**

షోకాజు నోటిసు లో పొందపర్చిన విషయాలు పూర్తి అవాస్తవం అని,అదేవిధంగా మా వాదనలును వినిపించడానికి సమయం కావాలని జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ అన్నారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని స్థానిక కోట అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీడీపీఓ మునికుమారి కి షోకాజు నోటీసులుకు సమాదానంగా వ్రాతపూర్వకంగా వినతిపత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ షోకాజు నోటిసు లో ఉన్న విషయాలు వాస్తవం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఎలాంటి జీతభత్యాలు పెంచకుండా ఉండడం ఏమటని ప్రశ్నించారు. ప్రస్తుతం అన్నీ నిత్యవసర వస్తువులు ధరలు పెంచడం వలన కుటుంబాలను పోషించడం కష్టతరంగా మారిందని వాపోయారు. తమ సమస్యలును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలనీ అంగన్వాడీ ఉద్యోగులు కోరారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు,చిట్టమూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగస్థులు పాల్గొన్నారు.



# తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**వరదయ్యపాలెం, జనవరి 18 (శ్రీచక్ర) :**



తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్య మంత్రి,తెలుగు జాతి ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం జెండా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని,తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింప జేసిన నేతని వివరించారు.రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతినార్జించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత నందమూరి తారక రామారావు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.తెలుగు తెరకు మకుటం లేని మహారాజు ఎన్టీఆర్ అని, సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేసి పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే రాష్ట్రంలో అధికారం చేపట్టి రికార్డ్ లో స్థానం సంపాదించుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని యుగంధర్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జిలు నిర్మల్,కుమార్,మండల సీనియర్ నాయకులు,జనసేన నాయకుడు తడ శ్రీను,తెలుగు దేశం పార్టీ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పంచాయతీరాజ్ జాతీయ కార్యశాల

**తిరుపతి, జనవరి 18 (శ్రీచక్ర) :**

నేటి నుండి మూడు రోజులు స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారత పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ వారి సూచనల మేరకు ఆం.ప్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై రెండవ థీమ్ అయిన ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై జాతీయ వర్క్‌షాప్ నందు పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బుడి ముత్యాల నాయుడు కేంద్ర సహాయ మంత్రి పంచాయితీ రాజ్ శాఖ కపిల్ మోరేశ్వర్ పాటిల్ స్వాగతం ఉపన్యాసంతో కార్య శాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీ వివేక్ భరద్వాజ్, అడిషనల్ సెక్రెటరీ సి ఎస్ కుమార్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సూర్యకుమారి శ్రేష్టమైన వ్యూహాలు, విధానాలు, అమలు చర్యలు, ఉత్తమ పద్దతుల అమలుకై వినూత్న నమూనాలను ప్రదర్శించడం-వర్క్ షాప్ లక్ష్యం పలు రాష్ట్రాల నుండి హాజరైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు సీఈవో ప్రభాకర్ రెడ్డి.

## అయోధ్యకు శ్రీవారి లడ్డూప్రసాదం సిద్ధం



**తిరుమల, జనవరి 18 (శ్రీచక్ర) :**

అయోధ్యలో ఈ నెల 22వ తేదీ శ్రీ రామచంద్రులవారి విగ్రహప్రతిష్ట, శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులకు 25 గ్రాముల బరువు గల ఒక లక్ష చిన్న లడ్డూలను శ్రీవారి ప్రసాదంగా అందించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. ఇందుకోసం గురువారం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-1లో శ్రీవారి సేవకులు ఒక్కో కవర్‌లో రెండు చిన్న లడ్డూలు చొప్పున ప్యాకింగ్ చేశారు. ఈ విధంగా మొత్తం 350 బాక్సులను సిద్ధం చేశారు. 350 మంది శ్రీవారి సేవకులు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ లడ్డూలను అయోధ్యకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో జనరల్ శ్రీ శివప్రసాద్, పోటు ఏఈవో శ్రీ శ్రీనివాసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గొబ్బెమ్మ నిమజ్జన





**బాలాయపల్లి, జనవరి 18 (శ్రీచక్ర) :**

సంక్రాంతి సంబరాలు వైభవంగా ముగిశాయి. మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా గొబ్బెమ్మ నిమజ్జన కార్యక్రమాలుమహిళలు నిర్వహించారు.బాలాయపల్లిలో మహిళలు గురువారం గౌరవ దేనికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలందరూ స్థానిక రామాలయం వద్దకు చేరి, గొబ్బెమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. గొబ్బెమ్మ, ఆటపాటలతో అలరించి, అనంతరం ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తున్న గొబ్బెమ్మ పండుగతో పాడిపంటలు అభివృద్ధి చెంది, ప్రజలంతా సుఖసంతోషాలతో మెలుగు తారని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గొబ్బెమ్మ ఆటపాటలతో, కోలాట నృత్యాలతో ఘనంగా గొబ్బెమ్మ నిమజ్జనం చేశారు.

## ఘనంగా డీఆర్‌కు పూలుతో నీరాజనం పలికిన పలు గ్రామ ప్రజలు

**కోట, జనవరి 18 (శ్రీచక్ర) :**

వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు, ఉదయగిరి ఇంచార్జ్ కొడవలూరు ధనంజయ రెడ్డి (డీ ఆర్) కు మండలంలోని పలు గ్రామ ప్రజలు ఏడాది పండుగ సందర్భంగా ఘనంగా పూలతో నీరాజనం పలికారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని చిట్టేడు, మద్దాలి,మద్దాలి కండ్రిగ,ఊ నుగుంటపాలెం, చంద్రశేఖర పురం,తదితర గ్రామాల్లోని ప్రజలు డిఆర్ కు పూలమాలలో శాలువాలతో సత్కరించి బాణా సంచా, తప్పెట్లు తాళాలుతో ఘనంగా ఆహ్వానం పలికారు.అనంతరం పలు ఆలయాల్లో గొబ్బెమ్మలకు నగదు రూపంలో నగదును ఆయన చేతులమీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు చేవూరి నాగేశ్వరరావు, పుట్టా నారాయణ, వాకాడు ఏఎంసీ డైరెక్టర్ గోనుపల్లి. మస్తానయ్య,తన్నమాల. కోటారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టులో చంద్రబాబుకు చెంప దెబ్బ







- అవినీతిలో కూరుకుపోయిన చంద్రబాబు
- కంచాలు గరిటెలు పట్టుకుని దీక్ష చేసిన టిడిపి నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు
- వేగవంతంగా భీమవరం పట్టణ అభివృద్ధి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, జనవరి 18 (శ్రీచక్ర) :**

సుప్రీంకోర్టులో చంద్రబాబుకు చెంప దెబ్బ తగిలిందని, ఆయన అవినీతి అక్రమాలలో కూరుకుపోయారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్నంలోని 29వ వార్డులో కోటి 72 లక్షల నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను ఆయన గురువారం ప్రారంభించారు. ముందుగా 31 లక్ష 50 వేల రూపాయలతో సంజీవయ్య నగర్ కెనాల్ రోడ్ వెంబడి నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు. అనంతరం 66 లక్షల 20 వేల రూపాయలతో ప్రకాష్ నగర్ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్‌ను, 76 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సంజీవయ్య నగర్ లో సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని అన్నారు. ఆ సమయంలో చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలకు మద్దతుగా కంచాలు గరిటెలు పట్టుకుని నిరాహార దీక్షలు చేసిన టిడిపి నాయకులు ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పాలని అన్నారు. తన అరెస్టు అక్రమమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతో తనపై కేసులు పెట్టారని సానుభూతి పొందడానికి ప్రయత్నించిన చంద్రబాబుకు సుప్రీంకోర్టు తీర్పు చెంప దెబ్బ లాంటిదని, ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే సుప్రీంకోర్టు ఆ విధంగా తీర్పునిచ్చిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో గవర్నర్ ను సంప్రదించకుండానే అరెస్టు చేశారని ఆయన తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు తప్ప ఎప్పుడూ కూడా చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. దీనిని బట్టి చూస్తే ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని స్పష్టంగా ప్రజలు గుర్తించారని అన్నారు .2014లో 600 కి పైగానే హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, ఆయన హామీలు పేరుతో అబద్ధాలు ఆడతారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యనమదుర్రు డ్రైన్ పై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి 36 కోట్ల నిధులను మంజూరు చేయించడంతో పాటుగా టెండర్ ప్రక్రియ కూడా జరుగుతుందన్నారు. వచ్చే నెల రెండో తేదీ వరకు టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అవగాహన, అజ్ఞానం లేని కొంతమంది వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, మేడిది జాన్సన్, గాది రాజు సుబ్రహ్మణ్య రాజు, కామన నాగేశ్వరరావు పిప్పళ్ళ నాని, ఎలకల ధర్మారావు, నాగిడి జయలక్ష్మి, కొప్పర్తి వీర రాఘవులు, చిన్నమిల్లి వెంకట రాయుడు, వంకా చందు, తలారి హనుమంతరావు, ఉయ్యూరి వెంకన్న, బొర్రా వాసు, ముద్దే రామభద్ర గౌడ్, ముత్యాల బుజ్జి, గంట సుందర్ కుమార్, కొట్టి కుటుంబరావు, పాలపర్తి జోనా, కంది గట్ల ఎడ్వర్డ్, చల్లబోయిన సూర్య ప్రకాష్, నడింపల్లి అశోక్ వర్మ, గాదిరాజు రామరాజు, నందమూరి ఆంజనేయులు, తాళ్లూరు చంటి, కోయ శ్రీ రామమూర్తి, పూజారి రంగరాజు, ఎడ్ల పుష్ప, ఉయ్యూరు శ్రీనివాస్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ చేసిన అంగన్వాడి వర్కర్లు..

**36వ రోజుకు అంగన్వాడి వర్కర్ హెల్పర్లు సమ్మె**

**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 18 (శ్రీచక్ర) :**



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్ హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె 36వ రోజుకు చేరుకుంది. సూళ్లూరుపేట పట్టణంలో మంగళవారం అంగన్వాడీలు వర్కర్స్ చేస్తున్న సమ్మెలో భాగంగా వారి డిమాండ్ను పరిష్కరించాలని కోరుకుంటూ విన్నూత రీతిలో నిరసన చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ అందరూ కలిసి ప్రభుత్వ వ్యతిరేక నినాదలతో వారు పడుతున్న బాధల్ని పాటల రూపంలో పాడుతూ నిరసన తెలిపారు. అలాగే గొబ్బెమ్మ పాటలు రూపంలో కూడా ప్రభుత్వ వ్యతిరేకంగా పాటలను ఆలపిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మేకల హైమావతి మాట్లాడుతూ నిరసన శిబిరంలోనే ఏ పండు లేకుండా ఉండమని ఆవేదన వ్యక్తపరిచారు. అంగన్‌వాడీల సమ్మెకు ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోటి సంతకాల సేకరించమని తెలిపారు.

## ఎమ్మెల్సీ మేరీగా మురళిని కలిసిన సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి

- 2024 ఎన్నికల్లో గూడూరు వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపు తథ్యం : చెంచు రాఘవ రెడ్డి వెల్లడి



**కోట, జనవరి 18 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కర్లపూడి పంచాయతీ సర్పంచ్ భర్త సీనియర్ వైసీపీ నాయకులు సన్నారెడ్డి.చెంచు రాఘవరెడ్డి గురువారం ఎమ్మెల్సీ మేరీగా మురళిని గూడూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కర్లపూడి సర్పంచ్ భర్త సన్నారెడ్డి.చెంచు రాఘవరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గూడూరు వైసిపి ఎమ్మెల్యేగా మేరీగా. మురళిని ఘన విజయం సాధించేలా కష్టపడి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా గూడూరు వైసీపీ టికెట్ మేరీగా.మురళికి రావడం సంతోషదాయకమని తెలిపారు.

## పండుగ రోజుల్లో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

- డీ.ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి



**గూడూరు రూరల్, జనవరి 18 (శ్రీచక్ర) :**

గూడూరులోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అద్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి.బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన డీ.ఎస్పీ,తదితరులు మాట్లాడారు. పట్టణంలోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అద్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మూడు రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించారు.పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డీ.ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి,ఆర్.టి.ఓ ఆది నారాయణ, రెండో పట్టణ సీఐ వెంకటేశ్వర రావు తదితరులు హాజరయ్యారు.పోటీల్లో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ జట్టు విన్నర్స్ కాగా..పోలీసు జట్టు రన్నర్స్ గా నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అతిధుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డీ.ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ...పండుగ రోజుల్లో అందరూ ఉత్సాహంగా గడిపేందుకు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.గెలుపోటములు సహజమని,అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడారని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు సురేష్,రసూల్,హరి,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10 నుండి 18వ తేదీ వరకుదేవుని కడపశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, జనవరి 18 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ జిల్లా దేవుని కడపలో గల శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 10 నుండి 18వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల మధ్య అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. కాగా, ఫిబ్రవరి 15వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు : తేదీ 10-02-2024, ఉదయం - ధ్వజారోహణం, రాత్రి - చంద్రప్రభ వాహనం 11-02-2024 ఉదయం - సూర్యప్రభవాహనం, రాత్రి - పెద్దశేష వాహనం, 12-02-2024 ఉదయం - చిన్నశేష వాహనం, రాత్రి - సింహ వాహనం, 13-02-2024, ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - హనుమంత వాహనం 14-02-2024 ఉదయం - ముత్యపుపందిరి వాహనం రాత్రి - గరుడ వాహనం 15-02-2024 ఉదయం - కల్యాణోత్సవం రాత్రి - గజవాహనం 16-02-2024 ఉదయం - రథోత్సవం రాత్రి - ధూళి ఉత్సవం 17-02-2024 ఉదయం - సర్వభూపాల వాహనం రాత్రి - అశ్వ వాహనం 18-02-2024 ఉదయం - వసంతోత్సవం, చక్రస్నానం రాత్రి - హంసవాహనం, ధ్వజావరోహణం.

## పంచాయతీల పరిశుభ్రంగా ఉంటే రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుంది

- రాష్ట్రాల పరిశుభ్రంగా ఉంటే దేశం పరిశుభ్రంగా ఉంటుంది
- కేంద్ర పంచాయతీ శాఖ మంత్రి





**తిరుపతి, జనవరి 18 (శ్రీచక్ర) :**

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారత పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ వారి సూచనల మేరకు ఆం.ప్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై రెండవ థీమ్ అయిన ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై జాతీయ వర్క్‌షాప్ ప్రధాన అంశాలు మధ్యాహ్నం నుండి..1. పానల్ డిస్కషన్స్ జాతీయ అవార్డులు పొందిన గ్రామపంచాయతీల నుండి మాజీ సెక్రటరీ కేంద్ర పంచాయతీరాజ్ విజయనంద్, అవార్డులు అందుకున్న వివిధ రాష్ట్రాల సర్పంచులు తమ తమ ప్రతిభను సభ వేదికగా వివరించారు. 2. రోల్ ఆఫ్ గ్రామపంచాయతీ, ఆరోగ్య రక్షణ, రక్తహీనత, వయసు పైబడ్డ సీనియర్ సిటిజెన్ల అవసరాలు, గ్రామపంచాయతీలలో నివసిస్తున్న ప్రజల సంస్కృతి, డ్రగ్స్ బారిన పడిన వారికి అందించాల్సిన వైద్యం, హెల్త్ సర్వీసులు ఫ్యామిలీ ప్లానింగ్ వంటి గ్రూప్ డిస్కషన్స్ జరిపి గుర్తించిన అవసరమైన ప్రధాన అంశాలను మినిట్స్ రూపంలో రికార్డు చేయడం. 3. వివిధ రాష్ట్రాల సాంప్రదాయ సంస్కృతిని ఒకరినొకరు పరిచయం చేసుకోవడం వంటి సదస్సులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ,అరుణాచల్ ప్రదేశ్ ,అస్సాం ,చండీగర్ చత్తిస్గడ్, దాదర్ నగర్ హవేలీ డయ్యు డామన్, న్యూఢిల్లీ, గుజరాత్ ,హర్యానా ,హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ ,ఝూర?ండ్ ,కర్ణాటక, కేరళ ,లడక్ మధ్యప్రదేశ్, మణిపూర్ ,మేఘాలయ ,ఒడిశా, పుదుచ్చేరి, పంజాబ్, రాజస్థాన్ ,సిక్కిం ,తమిళనాడు, తెలంగాణ ,త్రిపుర, ఉత్తర ప్రదేశ్ ,వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి స్థానిక సంస్థల ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు. స్టాల్స్‌జి ఆప్ కో వారి చేనేతలు ,చీరలు, టీటీడీ పంచగవ్యాలు, ఐసిడిఎస్ పోషకాహారాలు, డిఆర్డిఏ శ్రీకాళహస్తి కలంకారి, మాధవ మాల కోయ బొమ్మలు, మహిళ రైతుల ఉత్పత్తులు, ఎర్రమరెడ్డి పాలెం రాగి పాత్రలు విజయనగరం వారి మిల్లెట్స్ ప్రదర్శన , నెల్లూరు జిల్లా ఉదయగిరి వారి చెక్కతో తయారుచేసిన వంట సామాగ్రి (కట్లరీ), ఆయుష్మాన్ భారత్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రదర్శనలు వంటివి సబికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించిన రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి, ఉన్నతాధికారులు ఉన్నారు.

## 'నందమూరి తారక రామారావు మాటే ఓ సంచలనం



**బాలాయపల్లి, జనవరి 18 (శ్రీచక్ర) :**

'కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు మహాపు రుషులౌతారు తరతరాలకి తరగని వెలుగౌతారు ఇలవేలుపులౌతారుని ఆరోజుల్లో ఎన్టీఆర్. అన్న మాట నిలువెత్తు నిదర్శనమని టీడీపీ మండల కన్వీనర్ రాయి. మస్తాన్ నాయుడు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో వర్ధంతి జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్. తెలుగుదేశం పార్టీ శ్రామికుడి చెమటలో నుండి వచ్చిందిన్నారని గర్తుచేశారు.ఇక నిరుపేదల కన్నీటిలో నుండి.. కష్టజీవుల కంటి మంటల్లో నుంచి పుట్టిందిని గుర్తు చేశారు. అనంతరం దాసరి ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ 1982 మార్చి 29న హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కేవలం పదిమంది పత్రికా విలేకరుల మధ్యన 'తెలుగు దేశం' పార్టీని స్థాపిస్తున్నట్లు తెలిపారు. చైతన్య రథం ఎక్కి ఊరూరా తిరుగుతూ.పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టి.. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను మట్టి కరిపించారని గుర్తు చేశారు.ఆయన ప్రతి మాట ఓ తూటాగా.. ఆయన సందేశమే స్ఫూర్తిగా జనాల్లోకి చొచ్చుకుని వెళ్లిందిన్నారు. పురాణ పురుషుల పాత్రలు ధరించి కలియుగ దైవంగా ప్రతి ఇంటా ఆరాధించ బడ్డ నటుడు రాజకీయ నేతగానూ అభిమానించబడ్డారని గుర్తుచేశారు. కృష్ణుడు అంటే ఎలా ఉంటారో.. రాముడు అంటే ఎలా ఉంటారు తెలియని వారికి ఇదిగో వారి రూపం అంటూ నటుడిగా సాక్ష్యాత్కరించిన నటసార్వభౌముడు ఎన్టీఆర్.. నాయకుడంటే ఇలా ఉంటాడు అని పాలించి చూపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ దాసరి రాజగోపాల్ నాయుడు, చెరుకూరు రామచంద్ర నాయుడు, సత్యం నాయుడు, సివికేఎన్ నరసింహులు నాయుడు, పార్లపల్లి శ్రీనివాసు రెడ్డి, పార్లపల్లి రఘురామరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యం: ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

**వరదయ్యపాలెం, జనవరి 18 (శ్రీచక్ర) :**

గ్రామపంచాయతీలో ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో సుబ్రహ్మణ్యంరాజు పేర్కొన్నారు.వరదయ్యపాలెం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు 2024-25 సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామపంచాయతీలకు వస్తున్న నిధులు,గ్రామపంచాయతీలు ఆదాయం కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించాలని తెలిపారు.గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్(జీపీడిపి)ప్రాముఖ్యత ఆవశ్యకతను వివరించారు.తదుపరి ఈవోపీఆర్డీ చిరంజీవి,పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లకు జిపిడిపి పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



## నగరంలో ఇంటింటి కులగణన పక్కాగా చేపట్టండి

- కమిషనర్ హరిత ఐఏఎస్



**తిరుపతి, జనవరి 18 (శ్రీచక్ర) :**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కులగణన పక్కాగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. కులగణనపై నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శుక్రవారం నుండి పది రోజుల పాటు ఇంటి ఇంటికి వెళ్ళి సచివాలయ సిబ్బందిచే కుల గణన సర్వే చేయించాలని అన్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. కులాల వారి జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోగతి నమోదు చేయాలని అన్నారు. ఈ కులగణన ద్వారా అత్యంత ఉపయోగకరమైన పథకాలు రూపకల్పన చేయడానికి, అర్హులైన వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చడానికి, పథకాలు సక్రమంగా అమలు పరచి తద్వారా సామాజిక న్యాయాన్ని పెంపొందించి, సమ సమాజాన్ని స్థాపించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. నగరంలో కుల గణన నిర్వహించుటకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళా విశ్వవిద్యాలయము నందు ప్రాంతీయ స్థాయి సదస్సును నిర్వహించామని అన్నారు. ఈ సదస్సులో వివిధ వర్గాలకు సంబంధించిన మేధావులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారని అన్నారు.కుల గణన నిర్వహణపై విస్తృత స్థాయి అవగాహన ప్రచారం కూడా చేయడం జరిగిందని అన్నారు. కుల గణన నిర్వహణపై నగరపాలక స్థాయిలో వివిధ వర్గాల సంఘ డైరెక్టర్లు/అధ్యక్షులతో, నగరపాలక స్థాయిలో కుల గణన నిర్వహణపై ఇప్పటికే నగరంలోని కచ్చపి ఆడిటోరియం నందు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. కుల గణన జరుగు రూట్ మ్యాప్ మరియు రోజువారీ సందర్శన షెడ్యూల్ కూడా సిద్దం చేశామని అన్నారు. వీటిని వార్డు సచివాలయము నందలి నోటిసు బోర్డు నందు ప్రదర్శించడం జరిగిందని అన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో కుల గణన నిర్వహణ అన్ని గృహాలు వేటిని విస్మరించకుండా గణన చేయాలని అన్నారు. వసతి గృహములు, వృద్దా ఆశ్రమము మొదలైనవి గణన చేయునపుడు ప్రత్యేక శ్రద్ధ వహించి డూప్లికేట్ జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కులగణన నిర్వహించెందుకు ప్రభుత్వంచే రూపొందించిన యాప్ నందు వివరాలు నమోదు చేయాలని అన్నారు. దీనిపై కూడా అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సేకరించిన సమాచారాన్ని కనీసం 2% (రెండు శాతము) మరొక్క సారి తనిఖీ చేయాలని అన్నారు. గణన నిర్వహణ సమయములో ఏవైన సాంకేతిక మరియు గణనకు సంబంధించిన సందేహాలను క్షేత్ర స్థాయి సిబ్బందికి నివృత్తి చేయుటకు జిల్లా స్థాయి లో హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని అన్నారు. కావున నగరంలో కుల గణన నిర్వహించు తేదిలో జనవరి 19 నుంచి 28 వరకు క్షేత్ర సిబ్బందికి అన్ని విధాలా సహకరించాలని కమిషనర్ హరిత ఐఏఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బంది సమన్వయ పరుచుకుని కుల గణనను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌలేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఎం.ఈ. వెంకట్రామి రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్లు కే.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డి.సి.పి శ్రీనివాసులు రెడ్డి, ఏసిపి బాల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు రోజుల్లో సర్పంచులు సలహాలు ఇచ్చేలా ఉండాలి






- వికసిత్ భారత్ లక్ష్యం 2047కు అగ్రగామిగా నిలవాలి : కేంద్ర సహాయ మంత్రి

**తిరుపతి, జనవరి 18 (శ్రీచక్ర) :**

పంచాయితీ సర్పంచ్ అభివృద్ధి బారత దేశంలో కీలకవ్యక్తి అని, మన 100 ఏళ్ల స్వాతంత్ర భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం -2047 అభివృద్ధి సాధించి ముందు నిలవాల్సిన అవసరం ఎంతైనా వుందని కేంద్ర పంచాయితీ రాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఆరోగ్యకర భవిష్యత్తు దిశగా ఆరోగ్యకర గ్రామం అనే అంశంపై మూడు రోజుల జాతీయ వర్క్ షాప్‌ను పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ ప్రారంభించారు. కేంద్ర సహాయమంత్రి మాట్లాడుతూ గ్రామా సర్పంచుల్లో ఆత్మవిశ్వాసం నిండుగా వుండాలని అభివృద్ధి అనే భవంతిలో కీ లాంటివాడని , భవంతి పెద్దదని దాని ద్వారం చిన్నదని దానుకున్న తాళం మరింత చిన్నదని దాని తెరిచే కీ సర్పంచ్ లాంటివాడని అన్నారు. రానున్న 2047 నాటికి వంద ఏళ్ల స్వాతంత్ర భరత దేశం వికసిత్ భారత్ లక్ష్యంతో, భారత ప్రధాని సంకల్పంతో అభివృద్ధిలో పథంలో నిలవనున్నదని అన్నారు. గ్రామాల్లో సర్పంచులు, స్వయం సహాయక మహిళా సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని అయినా ఇంకా ఎన్నో గ్రామాలు అభివృద్ధి చెందాల్సి వుందని అన్నారు. ఆత్మ విశ్వాసంతో సర్పంచులు అభివృద్ధికి నాంది పలకాలని, ఒక చెవిటి వాడిలా ముందుకెళ్ళాలని ఆమాట అనడానికి కారణం వుందని ప్రమాదం అనితెలిసినా కొండ పైకి ఎక్కుతున్న వ్యక్తిని ఆపేప్రయత్నం చేస్తుంటే ఆవ్యక్తి కొండను సునాయాసంగా ఎక్కి దిగుతాడని, వద్దనా ఎందుకు వెళ్ళావని వారిస్తే నాకు చెవుడు వుందని అందుకే మీమాటలు వినబదలేదని అయినా సాదించానని చెపుతాడని ఆ స్ఫూర్తి తో అభివృద్ధికి పునాదులు వేయాలని అన్నారు. ఆరోగ్యం, ఆయుష్, స్త్రీలు, శిశు అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, యువజన వ్యవహారాలు, పాఠశాల విద్య మొదలైన శాఖల కార్యదర్శుల క్రియాశీల సహకారంతో గ్రామ ఆరోగ్య ప్రణాళిక తయారీపై గ్రామ పంచాయతీలు దృష్టి సారించాలి అందుకే వివిధ రాష్ట్రాల వారు పాల్గొనే ఈ కార్యశాలలల్లో ఒక సమాదానం లభిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. దాహం వేసినపుడు నీళ్ళకోసం ఆలోచించడం సరికాదని మన తాతలు నదులు, నీటి కాలువలు చూస్తె , మన తండ్రులు బావులు , మనం బోర్లల్లో నీళ్ళు చూస్తున్నాం, మన పిల్లలు బాటిల్స్ చూస్తారు, ఆతరువాత కన్నీళ్ళు చూడాల్సి ఉంటుందని గతంలో కట్టెల కోసం అడవులకు వెళ్ళిన విధంగా నీళ్ళకోసం వెళ్ళాల్సి వస్తుందని గ్రహించి గ్రామీణ వాసులకు సుద్దజలం అందించాలని మన పోరాడని 2 వేల కోట్లతో జలజీవన్ మిషన్ ఏర్పాటుతో గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తున్నారని అన్నారు. కరువు నుండి మనం మానవత్వం నేర్చుకోవాలి, సంపద వారసత్వంతో రాదు, కష్టించి పనిచేయాలి అన్నారు. నా హర్యానా రాష్ట్ర పర్యటనలో ఒక ముస్లిం ఆయుష్ మాన్ భారత్ వల్ల నాకాళ్ళు బాగుచేసుకున్న నేడు నడిచి నీదగ్గరకు వచ్చా అని సంతోషంతో చెప్పారు, అలాగే మహిళా సంఘ సభ్యురాలు తన సంఘంలో డబ్బుతీసుకుని భర్తకు రిక్షా కొనిచ్చా అన్నది, భార్య భర్తకు ఉపాధి కల్పించింది అన్నారు. మరొక రాష్ట్ర పర్యటనలో ఒక గ్రామంలోకి వెల్లేచోట ఆవూరి ఐ ఎ ఎస్ లు, ఉన్నతాధికారుల జాబితా బోర్డు కనిపించింది ఆసర్పంచ్ ని అడిగితే వారి స్ఫూర్తి గ్రామప్రజలకు రావాలి అన్నారు. అందుకే పంచాయితీరాజ్ గ్రామ స్వరాజ్యం దిశగా పయనిచాలని ఆశిస్తున్నానని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బుడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయితీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని , గ్రామసచివాలయాలు, ఆరోగ్యకేంద్రాలు , అంగన్ వాడిల ఏర్పాటు తో అభివృద్ధి, సంక్షేమం దిశగా , ఆరోగ్యసురక్ష , పౌష్టికాహార అందిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాదిస్తున్నతని ఆరోగ్య గ్రామాలు లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు సచివాలయాలు, ఆరోగ్యకేంద్రాలు, రోడ్లు, మురికి కాలువలు నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం లో మెటీరియల్ కాంపొండ్ నిధులు అనుసందానంచేసి నిర్మాణాలు చేపట్టామని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కి త్రాగునీరు అందించడం జరిగిందని అన్నారు. పారిశుద్యం వైపు దృష్టి సారించి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దామని వివరించారు. ఈ సమావేశంలో స్వాగతం ఉపన్యాసం రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వందన సమర్పణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సూర్యకుమారి చేపట్టి అతిధులను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి జిల్లా జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, సి ఇ ఓ ప్రభాకర రెడ్డి, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పంచాయితీ రాజ్,వివేక్ భరద్వాజ్, అదనపు కార్యదర్శి డా. చంద్ర శేఖర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ వికాస్ ఆనంద్, జేసి శుభం బన్సల్, మన రాష్టంతో పాటు వివిధ రాష్ట్రాల ,కేంద్ర పాలిత ప్రాంతాల 32 ప్రాంతాలనుండి సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, స్వయంసహాయక సంఘాల సభ్యులు, వైద్య సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

- పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి
- గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జనవరి 18 (శ్రీచక్ర) :**

రైతులకు కావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి ఆగ్రోస్ కె .రాములు , ఏం.డి టెస్ కాబ్ ఎన్. మురిలిధర్ , ఇతర డిపార్టుమెంట్ అధికారులు ఎరువుల కంపెనీలతో యాసంగి ఎరువుల లభ్యత మరియు సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ, ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు. అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమీక్షించారు, ఈ సమీక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిభందనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాబ్ ని ఆదేశించారు. అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చనీ వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

## రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు

**హైదరాబాద్, జనవరి 18 (శ్రీచక్ర) :**

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండదవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లోవిస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు.టీ రంగంలో టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి.ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్ కీ, జిఇ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది.

## చంద్రబాబు బహిరంగ సభకు త్వరగతిన పనులు పూర్తిచేయండి



**పీలేరు, జనవరి 18 (శ్రీచక్ర) :**

అన్నమయ్య జిల్లా:పీలేరు లో జరగబోయే చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు త్వరగతిన పనులు పూర్తిచేయాలని ఆపార్టీ నాయకులతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన పీలేరు పట్టణ పరిసరాల్లో జరిగే రా. కదలిరా.. చంద్రబాబు బహిరంగ సభప్రాంగణం హెలిఫ్యాడ్ స్థల పరిశీలన వాహనాల కోసం పార్కింగ్ బహిరంగ సభాస్థలం పరిశీలించారు. నియోజకవర్గాల వారీగా వచ్చే వాహనాలు, నాయకులు,ప్రజలు, అభిమానులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

## ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన నిజామాబాద్ ఎమ్మెల్యే



**నిజామాబాద్, జనవరి 18(శ్రీచక్ర):**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ సమక్షంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా గారి చేతుల మీదుగా గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు చేస్తున్న లీగల్ అవేర్నస్ ప్రోగ్రాం వల్ల చాలా నిస్సహాయ భాధితులకు న్యాయం జరుగుతోందాన్నారు. తమ నుండి, తమ పార్టీ నుండి మీకు అన్నీ రకాల సహకారం అందిస్తామని ఆయన అన్నారు. సమాజ సేవకు నేను ఎల్లవేళలా ముందు ఉంటానని ఆయన అన్నారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో, మహనీయుడు అంబేద్కర్ ఆశయ సాధన కోసం మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా నిరంతరం కృషి చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. అనంతరం నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. జి. హన్మ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మానవ హక్కుల పరిరక్షణ కోసం, అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాజ్యాంగ విలువలు, వాటి ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుంటామని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ హనుమ గౌడ్, జిల్లా ప్రెసిడెంట్ దత్తాత్రేగౌడ్, జిల్లా అబ్జర్వేషన్ కమిటీ ఛైర్మెన్ బాజిరెడ్డి ప్రశాంత్, హరీష్ గౌడ్, ఎల్లమ్మ గుట్ట రమణ గౌడ్, పడకల ప్రసాద్, నాగరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా ఉద్యోగ కోతలు తప్పవు

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 18 (శ్రీచక్ర) :**

గత ఏడాది టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఆఫ్స్‌కు తెగబడగా, కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతోంది. గూగుల్ ఇప్పటికే లేఆఫ్స్ ప్రకటించగా ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుందని ఏకంగా సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్ బాంబు పేల్చారు. ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే సంకేతాలు పంపారు. మరోవైపు కంపెనీలు పనిభారాలను తగ్గించుకునేందుకు ఏఐ సాఫ్ట్‌వేర్, ఆటోమేషన్ వైపు మళ్లుతున్న క్రమంలో కొలువుల కోతపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఏడాది ఉద్యోగుల కుదింపు తరహాలో ఈసారి తొలగింపులు ఉండవని, ప్రతి టీమ్‌లోనూ లేఆఫ్స్ ప్రభావం ఉండదని ఉద్యోగులకు పంపిన మెమోలో పిచాయ్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్ధేశిరచుకున్నామని, అందుకు అనుగుణంగా ఆయా రంగాల్లో పెట్టుబడులు పెడతామని పేర్కొనినారు. కాగా వాయిస్ అసిస్టెంట్ యూనిట్స్, పిక్సెల్, నెస్ట్, ఫిట్‌బిట్, యాడ్ సేల్స్ టీంకు సంబంధించిన హార్డ్‌వేర్ టీంకు చెందిన పలువురు ఉద్యోగులను తొలగించనున్నట్టు గతవారం గూగుల్ ప్రకటించిన విషయం తెలిసిందే. అగ్‌మెంటెడ్ రియాలిటీ విభాగంలోనూ ఉద్యోగులపై వేటు వేయనున్నట్టు టెక్ దిగ్గజం వెల్లడించింది.

# చిరుకు పద్మవిభూషణ్ ప్రకటించే ఛాన్స్



సోషల్ మీడియాలో వార్తతో అభిమానుల్లో ఆనందం మెగాస్టార్ చిరంజీవిని మరోసారి పద్మ పురస్కారం వరించనుందన్న ప్రచారం సాగుతోంది. పద్మ అవార్డుల్లో అత్యున్నత పురస్కారంతో ఆయన్ను సత్కరించాలని భారత ప్రభుత్వం సిద్ధం అయినట్లు సమాచారం. చిరంజీవిని 2006లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు ఆయన చేసిన సేవలకు గాను, సినిమాలతో ప్రేక్షకులను కొన్నేళ్లుగా అలరిస్తున్న అందుకు గాను పద్మ పురస్కారంతో గౌరవించింది. ఇప్పుడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే... అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు. ప్రతి ఏడాది రిపబ్లిక్ డేకి ముందు రోజు పద్మ పురస్కారాలు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ప్రకటించబోయే పేర్లలో చిరంజీవి పేరు ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. కరోనా సమయంలో ప్రపంచమంతా స్తంభించింది. అన్ని రంగాల్లో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందుకు చిత్రసీమ ఏమీ అతీతం కాదు. ఆ కష్ట కాలంలో చిరంజీవి ముందడుగు వేశారు. ఇండస్ట్రీ ప్రముఖులను ఏకం చేసి పెద్దన్న పాత్ర పోషించారు. లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన సినీ కార్మికులకు, విలేకరులకు నిత్యావసర సరుకులు అందించారు. వ్యక్తిగతంగా కొంత మందికి ఆయన సాయం చేశారు. సకాలంలో ఆక్సిజన్ లభించక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు అంబులెన్స్ సర్వీసులు నడిపారు. ఈ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు తెలిసింది. సోషల్ మీడియాలో ప్రచారం మెగా అభిమానులకు అమితానందం కలిగిస్తోంది. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణ తరానికి చెందిన హీరోలు రెండు, మూడు వందల సినిమాలు చేశారు. అయితే... ప్రస్తుతం, ఈ తరంలో తెలుగులో అత్యధిక సినిమాలు చేసిన అగ్ర హీరో చిరంజీవి అని చెప్పాలి. హీరోగా 150కు పైగా సినిమాలు చేశారు.




## ట్రైలర్‌తో అదరగొట్టిన... ఊరుపేరు భైరవకోన !



టాలీవుడ్ మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ..ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు.సందీప్ కిషన్ , వర్ష బొల్లమ్మ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. కన్నులతో చూసేది కొంచెమే..గుండెల్లో లోతే కనిపించెనే..అంటూ హీరోయిన్ అందం గురించే వర్ణించే సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. గరుడపురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవ కోన.. భగవంతుడి ఆధీనంలో లేనిది కర్మ సిద్దాంతం.. లిఖించబడ్డదే జరుగుతుంది. రక్తపాతం జరగనీ అంటూ గూస్‌బంప్స్ తెప్పించే సంభాషణలతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ భైరవకోనలో ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేస్తుంది. ఏఎంబీ సినిమాస్‌లోని స్క్రీన్ 2లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు. ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఈ మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు.ప్రేక్షకుల్లో ఈ ట్రైలర్ ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. చాలా రోజులుగా హిట్ లేని సందీప్ కిషన్ ఈ మూవీతో సూపర్ హిట్ కొట్టబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఇందలో సందీప్ కు జోడీగా వర్ష బొల్లమ్మ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'నిజమే నే చెబుతున్నా' లిరికల్ వీడియో సాంగ్ కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాకు శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా ఈ మూవీని నిర్మించారు.

## విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. విశ్వక్ సేన్ 11 గా వస్తోన్న ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇటీవలే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విశ్వక్ సేన్ ఊరమాస్ అవతార్‌లో చేతిలో పందెం కోడి పట్టుకుని కనిపిస్తున్న కొత్త లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. షూటింగ్ మొత్తం ఈ నెల చివరి నాటికి పూర్తి కానుంది. షూట్ పూర్తవగానే విశ్వక్‌సేన్ ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టనున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌ను నెక్ట్స్ లెవల్‌లో చూపించబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్, లుక్స్ చెబుతున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ సుట్టంలా సూసి పోకలా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



## నటి వేదిక కీలక భూమికలో ఫియర్

కథానాయిక వేదిక ప్రధాన పాత్ర పోషిస్తున్న 'ఫియర్' చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యింది. ఈ సినిమాకి హరిత గోగినేని దర్శకత్వం చేస్తుండగా, దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఉంటుందని దర్శకురాలు హరిత గోగినేని చెపుతున్నారు. ఇందులో అరవింద్ కృష్ణ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్స వానికి సీనియర్ నటుడు మురళీ మోహన్, దర్శకుడు కరుణాకరన్ ముఖ్య అతిథులుగా వచ్చి టీముకి తమ అభినందనాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, బిగ్ బాస్ ఫెమ్ సోహైల్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సినిమా షూటింగ్ గురించి ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను అని కథానాయకురాలు వేదిక చెప్పింది. ఎందుకంటే ఇలాంటి ఒక సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రం చెయ్యడం తనకి ఇదే మొదటిసారి అని చెప్పింది. ఆమె పాత్రలో ఎన్నో వైవిధ్యాలు వుంటాయని, అలాగే తన నటనని కనపరిచే చిత్రం ఇది అవుతుందని చెప్పింది. ఇంతకు ముందు తెలుగులో 'కాంచన', 'రూలర్' సినిమాల్లో నటించాను, అలాగే ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. ఇప్పుడు దర్శకురాలు హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేసి ఈ కథ నాకు చెప్పినప్పుడు నేను బాగా ఇంప్రెస్ అయ్యాను. 'స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్ తో ఈ 'ఫియర్' సినిమా చేస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం', అని చెప్పింది వేదిక.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**